ప్రజాశక్తి
మంగళవారం 26 సెప్టెంబర్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

కలెక్టర్‌కు అర్జీ ఇస్తున్న సిపిఎం పోరుబాట పాదయాత్ర బృందం

ప్రధాన సమస్యలు పరిష్కరించండి

- ప్రకాశంను వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలి
- కలెక్టర్‌కు సిపిఎం పాదయాత్ర బృందం వినతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో సుదీర్ఘకాలంగా నెలకొని ఉన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్‌ను సిపిఎం పోరుబాట పాదయాత్ర బృందం నాయకులు జివి కొండారెడ్డి కోరారు. సిపిఎం పోరుబాట పాదయాత్ర సందర్భంగా వచ్చిన సమస్యలపై 14 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ దినేష్ కుమార్‌కి సోమవారం సాయంత్రం అందజేశారు. పాదయాత్ర బృందం మాట్లాడుతూ ప్రకాశం జిల్లా సమగ్రాభివద్ధి కోసం జిల్లాను వెనుకబడిన జిల్లాగా ప్రకటించాలని, జిల్లా అభివద్ధికి రూ.10 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని కోరారు. పాదయాత్రలో ప్రజల నుండి వచ్చిన వివిధ రకాల సమస్యల అర్జీలను, జిల్లా అభివద్ధికి సంబంధించిన 14 డిమాండ్లతో కూడిన అర్జీని కలెక్టర్‌కు అందజేశారు.

ప్రభుత్వంతో చర్చించి సమస్యల పరిష్కరిస్తా

కలెక్టర్ దినేష్‌కుమార్ హామీ

సిపిఎం 14 డిమాండ్లతో ఇచ్చిన అర్జీపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ దినేష్‌కుమార్ హామీ ఇచ్చారు. సిపిఎం పాదయాత్రలో వచ్చిన అర్జీలను మండలాల వారీగా ప్రత్యేక బృందాలు వేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కలెక్టర్‌ని కలిసిన వారిలో పాదయాత్ర బృందం నాయకులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, పాదయాత్ర బందం సభ్యులు బి.రఘురాం, కె.రమాదేవి, వి.బాలకోటయ్య, సిహెచ్ వినోద్, పి.కల్పన సిపిఎం నాయకులు కెఎఫ్ బాబు, సయ్యద్ షమ్మీ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై
పోలీసు నిర్బంధం

విజయవాడలో అరెస్టయిన జిల్లాకు చెందిన అంగన్‌వాడీలు

- విజయవాడ వెళ్లకుండా ఎక్కడికక్కడే ఆటంకాలు
- బాపట్లలో రాస్తారోకో చేస్తున్న 50 మంది అరెస్టు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో, బాపట్ల

అసెంబ్లీ జరుగుతున్న తరుణంలో తమ సమస్యలు ఏమైనా ఆలకిస్తారోమోనన్న ఆలోచనతో అంగన్‌వాడీల సంఘాలు ఐక్యంగా విజయవాడలో ధర్నాలకు పిలుపునిచ్చాయి. సోమవారం నాడు విజయవాడలో తలపెట్టిన ధర్నాకు వెళ్లేందుకు సిద్ధమైన అంగన్‌వాడీలను పోలీసులు చుట్టుముట్టారు. ఎక్కడికక్కడే నిర్బంధాలు ప్రయోగించారు. విజయవాడ వెళ్లకుండా అడ్డుకున్నారు. అయినా వందలాది మంది విజయవాడకు చేరుకున్నారు. ధర్నాకు వెళుతుండగా అక్కడ కొందరిని అరెస్టులు చేసి.. స్టేషన్లలో పెట్టారు. రైల్వేస్టేషన్లు, బస్టాండ్లలో భారీగా పోలీసులను నింపారు. అంగన్‌వాడీలు ఏమైనా వాహనాల్లో వెళతారనే ఆలోచనతో అన్ని వాహనాలపైనా నిఘా పెట్టారు. అంగన్‌వాడీల అక్రమ అరెస్టుకు నిరసనగా బాపట్లలోని పాత బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. రాస్తారోకో చేస్తున్న 50 మందిని పోలీసులు అరెస్టు చేసి..స్టేషన్‌కు తరలించారు.

ప్రకాశం, బాపట్ల జిల్లాల్లోని మండలాల నుంచి కదిలి విజయవాడ వెళ్లేందుకు సిద్ధమైన అంగన్‌వాడీలను సోమవారం ఉదయం నుంచే అడ్డుకున్నారు. శింగరాయకొండ, ఒంగోలు రైల్వేస్టేషన్లలో పలువురిని అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. శాంతియుతంగా ధర్నాకు వెళుతున్న అంగన్‌వాడీలను ప్రభుత్వం అడ్డుకొని నిర్బంధం చేయడం సరికాదని సిఐటియు, ఏఐటియుసీ, ఐఎఫ్‌టియు తదితర కార్మిక సంఘాలతో పాటు ఇతర ప్రజా సంఘాలు ఖండించాయి. ముందురోజున కార్మికసంఘాల నేతలకు పోలీసులకు విజయవాడ వెళ్లడానికి వీల్లేదంటూ నోటీసులు ఇచ్చారు. వాస్తవానికి చాలాకాలంగా అంగన్‌వాడీలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వానికి విన్నవిస్తున్నాయి. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ నెల 19న సంబంధిత అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. ఐనా చర్చలకు ఆహ్వానించలేదు. అసెంబ్లీ జరుగుతున్నందున కనీసం అక్కడైనా చర్చిస్తారనే ఆశతో ఇప్పుడు విజయవాడలో ధర్నాకు పిలుపునిచ్చారు. ధర్నాకు అనుమతి కోరుతూ అధికారులను ▶ 2లో

బాపట్ల పోలీసుస్టేషన్‌లో ఉన్న అంగన్‌వాడీలు

అభివాదం చేస్తున్న సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, ఇతర నేతలు

- పాలకుల వ్యవహారశైలి

ప్రజాస్వామ్య మనుగడకే ప్రశ్నార్థకం

▶ మెయిన్ 5లో

అక్రమ వెంచర్లపై కొరడా

- సంయుక్త కలెక్టర్ ఆదేశాలతో హద్దులను చెరిపేసిన రెవెన్యూ అధికారులు
- హెచ్చరిక బోర్డు ఏర్పాటు

హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

అసైన్డ్ భూమిలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమార్కులు వెంచర్ చేపట్టడంతో రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ఇచ్చిన ఆదేశాల మేరకు సదరుభూముల్లో ఉన్న హద్దు లను చెరిపేసిన మార్కాపురం రెవెన్యూ అధి కారులు ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టారు. ఈ ఘటన మండల పరిధిలోని రాయవరం గ్రామ శివారు ప్రాంతంలో సోమవారం చోటు చేసుకుంది. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రామవరం గ్రామానికి కూతవేటు దూరంలో నూతనంగా నిర్మిస్తున్న వైద్య కళాశాల ఎదురుగా ఉన్న సర్వే నెం.158/1 ఎ.4.97 సెంట్లు గల భూమికి పొందుగుల రామకోటమ్మ పేరిట పట్టా ఉంది. 159/4 ఎ.1.0 సెంట్లు గల భూమి కె.వీర య్య, సర్వే నెం. 159/5 ఎ.1.00 సెంట్లు గల భూమి పిన్నిక మల్లికార్జునకు రాష్ట్రప్రభుత్వం బతుకుదెరువు నిమిత్తం ప్రభుత్వ అసైన్డ్ భూములు కేటాయించింది. ఈ క్రమంలో ఇటీవల కాలంలో ఈ భూములు ఉన్న ప్రాంతంలో నూతనంగా వైద్యకళాశాల నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టడంతో ఇక్కడ ఉన్న భూములకు రెక్కలు వచ్చాయి. అధికారమే అండగా భావిస్తున్న కొంతమంది వ్యక్తులు ముఠాగా ఏర్పడి ప్రభుత్వ భూములలో వెంచర్లు చేశారు. సర్కారు భూమిని ప్లాట్లుగా మార్చి విక్రయానికి సిద్ధం చేశారు. ఎవరూ గమనించకుండా దగ్గరగా వెళ్లి చూస్తే కానీ కనపడకుండా చిన్నసైజు హద్దురాళ్లు పాతారు. వాటికి ప్లాట్ నంబర్లు వేసి అమ్మకానికి పెట్టారు. ఎవరికీ అనుమానం రాకుండా అమ్మకాలు జరిపేందుకు సిద్ధం కావడంతో విషయం కాస్తా జిల్లా రెవెన్యూ అధికారులు తెలియడంతో అప్రమత్తమైన అధికారులు సదరు ప్రభుత్వ భూములను పరిశీలించారు. పొందుగుల రామకోటమ్మ, మల్లికార్జున్, వీరయ్యను ఖాళీ చేయాల్సిందిగా నోటీసులు ఇచ్చారు. అయినా వారు ఆ భూములను ఖాళీ చేయకపోవడంతో జిల్లా సంయుక్త కలెక్టర్ సైతం ▶ 2లో

జిపిఎస్‌ను రద్దు చేయాలని
ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న జిపిఎస్‌ను వెంటనే రద్దు చేయాలని ఫ్యాప్టో జిల్లా ఛైర్మన్ డి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఫ్యాప్టో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు జిల్లా సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా డి.శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం నాలుగేళ్లు గడిచినా ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. జిపిఎస్‌ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, ఫ్యాప్టో నాయకులు కొమ్మోజు శ్రీనివాసరావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన వారం రోజులలో సిపిఎస్‌ను రద్దు చేస్తామని చెప్పిన సిఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆ హామీకి తిలోదకాలు ఇచ్చారన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటాలు చేయటానికి కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వటం లేదన్నారు. జిపిఎస్‌ను రద్దు చేసి ఓపిఎస్‌ను అమలు చేయకపోతే రానున్న ఎన్నికలలో వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఫ్యాప్టో నాయకులు కె.ఎర్రయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ముందస్తు అరెస్టులు, అక్రమ కేసులు పెట్టడం సరికాదని, ఎన్ని అడ్డంకులు సృష్టించినా పాత పెన్షన్ విధానాన్ని సాధించుకుని తీరుతామన్నారు. ఫ్యాప్టో నాయకులు పర్రె వెంకట్రావు మాట్లాడతూ వైసిపి భ్రుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క డిఎస్‌సిని కూడా వేయలేదని, అందుకు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఫ్యాప్టో నాయకులు వై.శ్రీనివాసులు మాట్లాడుతూ సకాలంలో ▶ 2లో

అంగన్‌వాడీలపై పోలీసు నిర్బంధం

(మొదటిపేజీ తరువాయి)

పరిష్కరించాల్సిన అవసరం ఉంది. అంగన్‌వాడీల సమస్యలపై అసెంబ్లీలో కనీసం ఏ ఒక్క ఎమ్మెల్యే ఐనా స్పందిస్తారేమో చూద్దాం..

రాస్తారోకో చేస్తున్న 50 మంది అరెస్టు

బాపట్ల: అంగన్వాడీల సమస్యలపై విజయవాడలో జరిగే మహాధర్నాకు బయలుదేరిన బాపట్ల ప్రాంత అంగన్వాడీలను బాపట్ల పట్టణ పోలీసులు నిర్బంధించారు. చలో విజయవాడ వెళ్తున్న అంగన్వాడీ కార్యకర్తల అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం బాపట్లలోని పాత బస్టాండ్ సెంటర్లో సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో జరిగింది. ప్రధాన రహదారి జిబిసి రోడ్డుపై కొన్ని నిమిషాల పాటు రాకపోకలకు అంతరాయం కలిగింది. అరెస్టు చేసిన అంగన్వాడీలను విడుదల చేయాలని నినాదాలు చేస్తున్న 50 మంది అంగన్వాడీ కార్యకర్తలతో పాటు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్, శరత్, ఐద్వా బాపట్ల జిల్లా నాయకులు టి.సుభాషిణిలను పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. వారిపై కేసులు నమోదు చేశారు. రాస్తారోకోని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్ మాట్లాడుతూ అరెస్టు చేసిన అంగన్వాడీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో చేస్తున్న కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి.. స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు శరత్, జె.శామ్యూల్, కష్ణమోహన్, మనోజ్, మహిళా సంఘం నాయకులు సుభాషిని, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు శైలశ్రీ, సీతామాలక్ష్మి పాల్గొన్నారు.

అక్రమ అరెస్టుకు ఖండన

అంగన్వాడీ కార్యకర్తలను బాపట్ల పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య సోమవారం ఒక ప్రకటనలో ఖండించారు. ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా చట్టాలను మార్చేసి.. రాష్ట్రంలో బ్రిటిష్ పాలనను కొనసాగిస్తోందన్నారు. ఉద్యమాల గొంతు నొక్కేవిధంగా ప్రభుత్వం పోలీసులు వ్యవహరిస్తున్న తీరు సరైంది కాదన్నారు. అంగన్వాడీలు తమ సమస్యలను ప్రభుత్వానికి తెలుపుకునేందుకు కనీస అవకాశం కల్పించకుండా అరెస్టులు ఏమిటని ప్రశ్నించారు.

అక్రమ వెంచర్లపై కొరడా

(మొదటిపేజీ తరువాయి)

ఈ భూములను పరిశీలించి.. ఖాళీ చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చినప్పటికి అనుభవంలో ఉన్న వారు స్పందించకపోవడంతో ఈ నెల 24న జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు సదరు భూమలో అక్రమంగా నిర్మించిన తాత్కాలిక కట్టడాలను తొలిగించాలని, వెంచర్‌కు వేసిన హద్దులను చెరిపేయాలని అధికారికంగా ఉత్తర్వులు ఇవ్వడంతో మార్కాపురం డిప్యూటీ తహశీల్దార్ షేక్ పర్వీన్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్ అధికారులు జెసిబితో ఆక్రమణలను తొలగించారు.

ప్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

(మొదటిపేజీ తరువాయి)

అందించని జగనన్న విద్యా కానుక కిట్లతో ఉపాధ్యాయులను బదలీ చేయటం తగదన్నారు. ఎస్ఎమ్‌డి రఫీ మాట్లాడుతూ జీవో 116ను రద్దు చేయాలని కోరారు. టిఎన్‌యుఎస్ రాష్ట్ర అధ్యక్షులు మన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులను మానసిక వేదనకు గురిచేస్తుందని, వీటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఎపిసిపిఎస్‌ఇఎ అధ్యక్షులు బత్తిన ప్రసాద్ మాట్లాడుతూ ఓపిఎస్‌ను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బాధ్యులు బి.రఘుబాబు మాట్లాడుతూ జిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కో-ఛైర్మన్లు ఎస్.రవి, దాసరి శ్రీను, జివిజి కీర్తి, ఉమా మహేశ్వరి ప్రసంగించారు. కార్యక్రమంలో జిల్లా శాఖల అధ్యక్షులు వాకా జనార్ధన రెడ్డి, టి.ఆంజనేయులు, బి.అశోక్ కుమార్, సుమారు 400 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రవాణా శాఖ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-అద్దంకి

ప్రజల సౌకర్యార్థం రవాణా శాఖ కార్యాలయం సింగరకొండ మినీ స్టేడియం వద్ద తాత్కాలికంగా ఆ శాఖకు సంబంధించిన రవాణా శాఖ అధికారులు రంగారావు, రాంబాబు, అంకమ్మరావుల చేతుల మీదుగా సోమవారం ప్రారంభించారు. ప్రకాశం జిల్లా పునర్విభజన అనంతరం అద్దంకి నియోజకవర్గం బాపట్ల జిల్లాలో ఏర్పాటయింది. దీనితో నియోజకవర్గంలోని అద్దంకి, సంతమాగులూరు, కొరిసపాడు, బల్లికురవ, జె పంగులూరు మండలాలకు చెందిన డ్రైవింగ్ లైసెన్సులు, రవాణా వాహన ఫిట్నెస్ కోసం చీరాలకు వెళ్లవలసిన పరిస్థితి ఉంది. రాజకీయ నాయకులు, ప్రజా సంఘాలు, ప్రజల కోరిక మేరకు రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటు దిశగా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఆ ఫలితమే ప్రారంభమైంది అని చెప్పవచ్చు. ఇకనుంచి నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు డ్రైవింగ్ లైసెన్సులు, ఫిట్నెస్ సర్టిఫికెట్ల కోసం రవాణా శాఖ కార్యాలయం ఏర్పాటు చేసిన సింగరకొండ మినీ స్టేడియం వద్దకు వెళ్లి ప్రజలు అవసరమైన సర్టిఫికెట్లు పొందవచ్చని రవాణా శాఖ అధికారులు తెలిపారు. ప్రస్తుతం సోమ, మంగళ బుధవారంలో మాత్రమే రవాణా శాఖ సేవలు అందుతాయని రాంబాబు తెలిపారు. రాబోయే రోజుల్లో పూర్తిస్థాయిలో పని దినాలలో ప్రజలు ఉపయోగించుకోవచ్చని అన్నారు. ప్రారంభించిన రోజే అవసరమైన వారికి డ్రైవింగ్ లైసెన్స్ అందించారు. ఈ కార్యక్రమంలో రమణా శాఖ అధికారులతో పాటు సిబ్బంది పట్టణ ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

ఇందుమూలముగా ప్రకాశం జిల్లా MACT సొసైటీ లిమిటెడ్ ఒంగోలు సభ్యులు అందరికీ తెలియజేయడ ఏమనగా ఈ సంవత్సరం వార్షిక సర్వసభ్య సమావేశము సాయంత్రం 4.30లకు ఒంగోలు సొసైటీ ఆఫీస్ నందు జరుపుటకు తీర్మానించడమైనది కావున సభ్యులు అందరికీ తెలియజేయడమైనది

ఇట్లు
మేనేజింగ్ డైరెక్టర్
ప్రకాశం జిల్లా MACT సొసైటీ లిమిటెడ్
మాతా శిశు వైద్యశాల ఎదురు,
ఒంగోలు

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓఎస్ నెం.632/2022

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకి, గిద్దలూరు,
రిప్రజెంటెడ్ బై ఇట్స్ మేనేజర్ .....వాది
వర్సెస్
1.శివాపురం సురేష్
2.సుగ్రీవ చెంచయ్య .... ప్రతివాదులు

1వ ప్రతివాది అడ్రసు:
శివాపురం సురేష్ తండ్రి వెంకటేశ్వర్లు,
డోర్.నెం.3-13-4ఎ
నటరాజ్ రోడ్డు, గిద్దలూరు గ్రామం.

2వ ప్రతివాది అడ్రసు:
సుగ్రీవ చెంచయ్య తండ్రి శ్రీరాములు
పాములపల్లె రోడ్డు, గిద్దలూరు గ్రామం.

పై నెంబరు దావాలోని వాది బ్యాంకి వారు దావా బాకి రాగోరి ప్రతివాదుల పైనదావా దాఖలు చేసివున్నారు. శ్రీ కోర్టు వారు మీరు హాజరగుటకు తేది : 29-09-2023 న వాయిదా వేసినారు. వాయిదా రోజు ఉదయం 10:30ని॥లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయును. లేని యెడల మీ పరోక్షమందు దావా తీర్మానం చేయుదరని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
గిద్దలూరు — వల్లెల వెంకటరామిరెడ్డి
తేది:25.09.2023 — వాది తరపు అడ్వకేటు,
గిద్దలూరు.
సెల్ నెం.9885927205

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.356/2022

బండ్లమూడి శాయన్న ....వాది
వర్సెస్
మంచికంటి వెంకట రంగ సుబ్బరాయుడు...ప్రతివాది

టు,
మంచికంటి వెంకటరంగసుబ్బరాయుడు
తండ్రి శ్రీనివాసరావు, హిందు వయస్సు :సుమారు 45సం॥లు, వ్యాపారం, తేరు బజారు, బేస్తవారిపేట గ్రామం & మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది నీ నుండి దావా ప్రాంసరీ నోటు బాకీ మొత్తము వగైరాలు రాగోరి దావాను దాఖలు చేసియున్నాడు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు శ్రీమహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది:19-10-2023న ఉదయం 10:30 ని.లకు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొన వలెయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమ ర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు — శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు
తేది : 23.09.2023 — వాదిపరం అడ్వకేట్,
గిద్దలూరు.
సెల్ నెం.9866802375

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్.నెం.70/2021

జంగీటి నారాయణమ్మ వగైరాలు ......వాదులు
వర్సెస్
జంగీటి బలరామక్రిష్ణ వగైరా ....ప్రతివాదులు

టు,
డి1: జంగీటి బలరామక్రిష్ణ తండ్రి లేట్ రామన్న హిందు, వయస్సు: సుమారు 32సం॥లు, జిరాయితి ఆవులసుబ్బారెడ్డి గారివీధి (కంసాలివారివీధి) 4వ వార్డు, సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ వెనుక వైపు, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాదులు మీ వగైరాల నుండి దావా షెడ్యూలు ఆస్థులకు రిజిష్టర్ విక్రయ దస్తావేజు వగైరా పరిహారములు పొందగోరి దావాను దాఖలు చేసియున్నారు. సదరు దావాలో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు శ్రీమహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది:11-10-2023న ఉదయం 10:30 ని.లకు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయును. లేనిచో నీ పరోక్షమందు దావాను విమర్శించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు — శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు
తేది : 23.09.2023 — వాదిపరం అడ్వకేట్,
గిద్దలూరు.
సెల్ నెం.9866802375

In the Hon'ble High Court of Andhra Pradesh, Amaravati

MACMA No. 386/2012

Between:
Pulavarthi Daniyelu ***...Appellant***
AND
Pallam Sudhakar Babu and another
...Respondents

R-1: Pallam Sudhakar Babu, S/o. Jaya Palu, Driver of Postal Mini Van, bearing No. AP-16-U-5376, Kabadiguda, Ongole, Prakasam District.

You are Respondent No.1 in the above numbered Appeal and you have intentionally not received the notices which were sent by the Hon'ble High Court and drag on the matter. So, you or your advocate must be attend before the Court on behalf of you and tell your objections **on or before 10-10-2023.** Otherwise, the case will be decided according law.

B.V.KRISHNA REDDY
Advocate, Amaravati

మహారాజశ్రీ Deputy Rigistrar of Chits Ongole.

A.R.C. NO 28/2023

CCKR. Chits & Finance (P) LTD
Ongole (వాది తరపున Asst Manager,
Y Ramana Reddy) ..... వాది.
వర్సెస్
Itla Brahmaiah & 3 Others .... ప్రతివాదులు

దావా సమన్లు

To
Opp1
Itla Brahmaiah, S/o Venkat Subbaiah
Veterinary, Assist surgeon..
Veterinary dispensary Kamepalli (Po & V)
Zarugumalli (MD) Prakasam district

పై నంబరు దావా యందు నీకు Chit Registrar గారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ నీవు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున Chit Registrar గారు మీకు పేపర్ ప్రకటన ద్వారా సమన్లు ఇవ్వమని ఆర్డర్ ఇచ్చినారు . కావున మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 10-10-2023 నకు వాయిదా అయి ఉన్నది కనుక ఆ రోజు ఉదయం 10:30 కి మీరు స్వయంగా వచ్చి Chit Registrar గారి ఎదుట మీ యొక్క ఆక్షేపణలు ఏమైనా ఉన్న యెడల వ్రాతపూర్వకంగా తెలియ జేయలేని యెడల మీకు పరోక్షముగా తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది

వాయిదా తేది :10-10-2023

Order by
Deputy Registrar of Chits Ongole

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.నెం.108/2021

ఇన్

ఓ.ఎస్.నెం.70/2021

జంగీటి నారాయణమ్మ వగైరాలు .....పిటిషనర్/వాది
వర్సెస్
జంగీటి బలరామక్రిష్ణ వగైరా
.......రెస్పాండెంట్లు/ప్రతివాదులు

టు,
ఆర్1/డి1: జంగీటి బలరామక్రిష్ణ తండ్రి లేట్ రామన్న హిందు, వయస్సు: సుమారు 32సం॥లు, జిరాయితి ఆవుల సుబ్బారెడ్డి గారివీధి(కంసాలివారివీధి) 4వ వార్డు, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ వెనుక వైపు, గిద్దలూరు గ్రామం, గిద్దలూరు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్లు/వాదులు పిటిషన్ షెడ్యూల్ ఆస్థులను దావా తీర్మానము అయ్యేంత వరకు రెస్పాండెంట్లు/ ప్రతి వాదులు పరాధీనము చేయకుండ ఇంటరీమ్ ఇంజక్షన్ ఉత్తర్వులు పొందగోరి పిటిషన్‌ను దాఖలు చేసి యున్నారు. సదరు పిటిషన్‌లో నీకేమైన ఆక్షేపణలు వున్న యెడల నీవు శ్రీమహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో తేది:11-10-2023న ఉదయం 10:30 ని.లకు స్వయంగా గాని లేదా నీ వకీలు గారి ద్వారా గాని హాజరై నీ ఆక్షేపణలు తెలుపుకొనవలెయును. లేనిచో నీ పరోక్షమందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వు మేరకు //

స్థలం : గిద్దలూరు — శ్రీ ఎస్.వి.నాగేంద్రబాబు
తేది:23.09.2023 — పిటిషన్/వాది పరం
అడ్వకేట్, గిద్దలూరు.
సెల్ నెం.9866802375

సర్వసభ్య సమావేశం

ఇందుమూలముగా ప్రకాశం జిల్లా పర్మినెంట్ ఫండ్ నిధి లిమిటెడ్ ఒంగోలు సభ్యులు అందరికీ తెలియజేయడమేమనగా ఈ సంవత్సరపు వార్షిక సర్వసభ్య సమావేశం తేదీ 30.09.2023 న సాయంత్రం 6 గంటలకు సంఘ కార్యాలయం ఒంగోలు నందు జరుపబడునని సంఘ సభ్యులందరికీ తెలియజేయడమైనది

ఇట్లు
మేనేజింగ్ డైరెక్టర్
ప్రకాశం జిల్లా పర్మినెంట్ ఫండ్ నిధి లిమిటెడ్
మాతా శిశు వైద్యశాల ఎదురు,
ఒంగోలు

జనరల్ నోటీసు

మహారాజ శ్రీ ఒంగోలు జిల్లా జడ్జివారి కోర్టులో

G.W.O.P.No.8/2023

అన్నపురెడ్డి వెంకటసుబ్బలక్ష్మి .....పిటీషనర్
వర్సెస్
అన్నపురెడ్డి వెంకట రత్నమ్మ మరొకరు
..... రెస్పాండెంట్స్

పై నెంబరు పిటిషనర్, 1 మరియు 2 రెస్పాండెంట్స్ కి కోడలు, అట్లాగే మైనర్స్ అయిన అన్నపురెడ్డి రోహిత్ రెడ్డి మరియు అన్నపురెడ్డి లక్ష్మీ సాయితేజస్వీలకు తల్లి అవుతుంది. పిటీషనర్ భర్త గారైన అన్నపురెడ్డి, పెద ఆదిరెడ్డి గారు 05-09-2018 న గుండెపోటుతో మరణించాడు.. అన్నపురెడ్డి పెద ఆదిరెడ్డి గారికి వైద్యఖర్చులు వగైరాల నిమిత్తం పెద్దమొత్తంలో ఖర్చు ఖర్చు అయినది. సదరు పైకం ఇతరుల దగ్గర అప్పుగా తీసుకొచ్చి వైద్యానికి ఖర్చు చేశారు. ఇప్పుడు సదరు అప్పుల వాళ్ళు అప్పుతీర్చమని ఒత్తిడి చేయుచున్నారు. సదరు పీటీషన్ షెడ్యూలు ఆస్తి పిటీషనర్ భర్త గారైన అన్నపురెడ్డి పెద ఆదిరెడ్డిగారి పేరున వున్నది. అతనికి వారసులుగా అతని తల్లిగారైన 1వ రెస్పాండెంట్, పి టీషనర్ మరియు అతని మైనర్ పిల్లలైన అన్నపురెడ్డి రోహిత్ రెడ్డి అన్నపురెడ్డి లక్షి సాయితేజశ్వని వున్నారు. మైనర్ పిల్లలకి పిటీషన్ షెడ్యూలు ఆస్తిలో 2/4వ వంతు షేర్ కి వారసులవుతారు. ఇప్పుడు అప్పులు తీర్చుటకు, పిల్లల చదువులకు డబ్బు అవసరమై వున్నది. సదరు పిటీషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని పిటీషనర్ మరియు 1వ రెస్పాంటెంట్ అమ్మజోపగా సదరు కొనుగోలు దారులు మైనర్ పిల్లల వాటాకు రాబడిన ఆస్తిని అమ్ముటకు కోర్టు వారి పర్మిషన్ తీసుకోవలసిందిగా తెలిపారు. కావున పిటీషన్ షెడ్యూలు దాఖలు ఆస్తిలో మైనర్ పిల్లలకి రావలసిన 2/4వ వంతు share ని కూడ అమ్ముటకు పర్మిషన్ కోరుచూ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా వాయిదా తేది. 04-10-2023న ఉన్నది. అందుపై ఎవరికైనా, ఎలాంటి అభ్యంత రములు ఉన్నయెడల పై కోర్టువారి యెదుట తేదీ.04-10-2023న ఉదయం గం. 10 లకు స్వయంగా గానీ లేదా ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై అభ్యంత రములు తెలియపరచుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియజేయడ మైనది.

షెడ్యూలు

ప్రకాశం జిల్లా, చీమకుర్తి స.రి. యిలాకా చీమకుర్తి మండలం, చీమకుర్తి నగర పంచాయితీ యేరియాలోని చీమకుర్తి గ్రామ సర్వే నెం.147/7రు కు సరియగు చీమకుర్తి నగర పంచాయితీ 6వ వార్డు, పల్లపోతువారి వీధికి పడమర వైపున గల డోర్ నెం.6-94(4) రు గల యింటిని పూర్తిగా తొలగించగా మాకు హక్కుగల 51.1/4 గదులు లేక 410 చ.గ ఖాళీ స్థలము విక్రయాస్థికి హద్దులు.

తూర్పు : గోనుగుంట పోవు రోడ్డు ఈ దిశ కొలత 39 అడుగుల 6 అంగుళములు, **దక్షిణము :** తోపూరి అక్కయ్య గారి డాబా యింటి గోడ కొంతవరకు, నూకల సత్యనారాయణ గారి డాబా ఇంటి గోడకొంత వరకు ఈ దిశ కొలత 94 అడుగుల 11 అంగుళములు-

పడమర : మంచికలపాటి వెంకట మురళీ కృష్ణ గారి కుమారుడు యితరులకు విక్రయించిన ప్రహరీ గోడకొంతవరకు, కందిమళ్ళ తిరుపతయ్య గారి ప్రహరీ గోడ కొంతవరకు – ఈ దేశ కొలత 38 అడుగుల31/2 అంగుళములు

ఉత్తరము : మాదాల వీరాస్వామి గారి పెంకుటిల్లు కొంతవరకు, వారి ప్రహరీగోడ కొంతవరకు ఈ దిశ కొలత. 95 అడుగుల 10 అంగుళములు

ఇట్లు
బొడ్డు రామలింగం
పిటిషనర్ తరఫున న్యాయవాది
ఒంగోలు

కొప్పుల శ్రీనుకు నివాళి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

చుండూరు మండలం కారుమూరివారిపాలెం గ్రామానికి చెందిన టిడిపి క్రియాశీలక కార్యకర్త కొప్పుల శ్రీను(43) సోమవారం ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో మతి చెందాడు. ఈయన మృతదేహానికి మాజీమంత్రి, టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు పూలమాలవేసి నివాళులర్పించారు. శ్రీను కుటుంబానికి సంతాపం సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట చుండూరు మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

'బాబుతో నేను' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని వెల్లటూరు గ్రామంలో సోమవారం రాత్రి బాబుతో నేను కరపత్రాలు పంపిణీ చేశారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ గ్రామ పార్టీ అధ్యక్షులు మోటూరు పుణ్య శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి ఈ కరపత్రాలు పంపిణీ చేశారు. బాబుకు అండగా మేముంటాం అంటూ జైలు నుండి చంద్రబాబును త్వరగా విడుదల చేయాలని కోరారు. అనంతరం క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వాకా వెంకటనారాయణ, టిడిపి నాయకులు నిజాంపట్నం శ్రీనివాసరావు, వెల్లటూరు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

'నాకు ఇష్టం వచ్చిన వాళ్లకే కుళాయి'

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్ల మండలం చోళ్ల వీడు గ్రామపంచాయతీ సర్పంచ్ గోతం నారాయణ పంచాయతీ పరిధిలోని ఇంటింటికి త్రాగునీరు అందించే కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. చోళ్ళవీడు గ్రామంలో తనకు ఇష్టం వచ్చిన వాళ్ళకే కుళాయి వేయిస్తానంటు మిగతా వారికీ వేయను అంటూ ఆగ్రహం వ్యక్త పరిచారు. ఎమ్మెల్యే, అధికారులు చెబితే తాను చేయాలా అంటూ చిందులు వేస్తూ అక్కడున్న అధికారులపై ప్రజలపై చేసే దౌర్జన్యం చూస్తూ ఇది ఇప్పటి రాజకీయము అంటూ గ్రామ ప్రజలు ముక్కున వేలేసుకుని మిన్నకుండిపోయారు. చేసేదేమీ లేక అధికారులు వెనుదిరిగారు.

ఘనంగా దేశభక్తి ప్రచార వారోత్సవాలు

ప్రజాశక్తి -గిద్దలూరు రూరల్

గిద్దలూరు స్థానిక అరుణోదయ పాఠశాలలో జన విజ్ఞాన వేదిక అధ్వర్యంలో దేశభక్తి వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి మాట్లాడుతూ ఎంతటి మహా వ్యక్తుల జీవితమైన పాఠశాలలోనే రూపుదిద్దుకుంటుందని, తరగతి గదిలోనే విద్యార్థిని తీర్చిదిద్దే విధానంపై సమాజము, దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, అటువంటి ఉపాధ్యాయులే సమాజ సిల్పులన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు మండ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ విశ్వం గురించి తెలుసుకుంటున్నాం. ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్షంలోకి పంపుతున్నాం కానీ ఇంకా సమాజంలో అశాస్త్రీయ భావజాలం రాజ్యమేలుతుందని దీనికి కారణం సైన్స్ పాఠ్య గ్రంథంలో పాఠ్యాంశంగా ఉంటున్నదే తప్ప జీవన విధానంగా మారలేదన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు డీజీ బ్రహ్మానంద రెడ్డి, కె రామిరెడ్డి, జింక చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు యు.గురుప్రసాద్, అంకయ్య, జి విజయ భాస్కర్, బి.వి.రమణ, శ్రీను వాసులు, చాంద్ భాష పాల్గొన్నారు.

యుటిఎఫ్ స్వర్ణోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - చీరాల

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

అక్టోబర్ 1న విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో యుటిఎఫ్ స్వర్ణోత్సవాల సభ జరుగుతుందని అందరూ జయప్రదం చేయాలని యుటిఎఫ్ నాయకులు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భావం జరిగి 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా స్వర్ణోత్సవ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ సోమవారం చీరాల ప్రాంతీయ నూతన కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా సహాధ్యక్షులు బండి భిక్షాలుబాబు, జిల్లా కార్యదర్శి షేక్ జానీబాషా, సీనియర్ నాయకులు కె.వీరాంజనేయులు, జి.సూరిబాబు, జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర రామారావు, ఎయిడెడ్ జిల్లా కన్వీనర్ కుర్ర శ్రీనివాసరావు, పట్టణ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెలిగొండ రెడ్డి, ఎస్‌వి.సుబ్బారెడ్డి, చీరాల మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, నాగమల్లేశ్వరరావు, వేటపాలెం నాయకులు మాల్యాద్రి, రాజేష్, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

భూసమస్యలు పరిష్కరించడానికి చర్యలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ రంజిత్ భాష

జిల్లాలో భూ సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా కలెక్టర్ స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో భూములకు సంబంధించి ప్రజల నుండి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయన్నారు. భూముల రీ సర్వే సాకుతో సర్వే పనులు చేయకపోతే చర్యలు తప్పవని సర్వే అధికారులను హెచ్చరించారు. జిల్లాలో స్పందన అర్జీలు వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాబ్‌మేళా క్యాలెండర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. అలాగే వార్షిక రుణ ప్రణాళికను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డి.పి.ఓ దాసరి రాంబాబు, డ్వామా పి.డి శంకర్ నాయక్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, వ్యవసాయశాఖ జె.డి అబ్దుల్ సత్తార్, పశుసంవర్ధక శాఖ జె.డి హనుమంతరావు, మత్స్యశాఖ జె.డి సురేష్,జిల్లా రవాణా శాఖ అధికారి ఏ.చంద్రశేఖర్ రెడ్డి, పౌర సరఫరాల ఏ.ఎస్.ఓ విలియమ్స్, డి.ఎం శ్రీలక్ష్మి, బాపట్ల మున్సిపల్ కమిషనర్ ఏ.భానుప్రతాప్ పాల్గొన్నారు.

బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినికి అవార్డు

ప్రజాశక్తి-మార్కాపురం

అవార్డు అందుకుంటున్న విద్యార్థిని చంద్రిక

సోమవారం విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్స్ సెమినార్ - 2023 లో పాల్గొన్న మార్కాపురం బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని వై.వి.టి. చంద్రిక ఆరవ స్థానంలో నిలిచి ప్రత్యేక జూరీ అవార్డును సాధించిందని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి తెలియజేశారు. ఈ అవార్డును ఎస్ఇఆర్‌టి డైరెక్టర్ బి.ప్రతాపరెడ్డి అందజేశారన్నారు. శనివారం నాడు ఒంగోలులో జరిగిన పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి సోమవారం విజయవాడలో రాష్ట్రస్థాయిలో పాల్గొని ప్రత్యేక జూరీ అవార్డు సాధించిన విద్యార్థినిని పాఠశాల సిబ్బంది, పలువురు ప్రముఖులు అభినందించారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-పుల్లలచెరువు

బోరు వేస్తున్న దృశ్యం

పుల్లలచెరువు పంచాయతీలో ఎస్సీ పాలెంలో తాగునీటికి ఇబ్బంది పడుతున్నారని మంత్రి సురేష్ దష్టికి మంత్రి పిఆర్వో బంక శీను, ఎంపీటీసీ సభ్యులు లింగంగుంట రాములు వీరిద్దరూ మంత్రితో మాట్లాడి బోరు శాంక్షన్ చేయించడం జరిగినది. తక్షణమే స్పందించిన మంత్రి సురేష్ తన సొంత నిధులతో బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు. సోమవారం బోరు వేసే కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ జానకిరఘు, ఎంపీటీసీ సభ్యులు రాములు, స్థానిక నాయకులు గొడుగు అంజి, వేముల వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, గంగరాజు, ఎస్సీ పాలెం ప్రజలు పాల్గొన్నారు.

ఇద్దరి రైతుల మధ్య ఘర్షణ

ప్రజాశక్తి అర్ధవీడు

గాయపడ్డ చెన్నయ్య

మండలంలోని అంక భూపాలం గ్రామంలో ఇద్దరి రైతుల పొలం గట్ల వాగ్వాదం వారి మధ్య దాడి చేసుకునే రీతిగా తయారైంది దీనికి సంబంధించి శుక్రవారం రోజు ఇరువురు రైతులు పెద్దమనుషుల సమక్షంలో రాజీ పడ్డారు. ఈక్రమంలో మళ్లీ పొలం గట్ల మధ్య వాగ్వాదం జరిగింది. ఇద్దరు రైతులు ఒకరిలో ఒకరు కక్ష పెంచుకున్న క్రమంలో మండ్ల రవికుమార్ అనే రైతు పాపినేంపల్లి, గ్రామస్తుడు అర్ధవీడు చిన్నయ్య అనే రైతుపై అతని ఇంటి ఆవరణలో పడుకొని ఉన్న చిన్నయపై ఆదివారం అర్ధరాత్రి సమయంలో దాడి జరిగినట్టు సమాచారం. కంభం గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స అనంతరం బాధితుడు చిన్నయ్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. చిన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు హెడ్ కానిస్టేబుల్ పి.గోపాల్ రాజ్ తెలిపారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి జివిఎల్ సరస్వతి

ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్ష తప్పదు

ప్రజాశక్తి-దరిశి

కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడితే శిక్షలు తప్పవని చట్టాలు కఠినంగా ఉన్నాయని దరిశి జూనియర్ సివిల్ జడ్జి జిఎల్‌వి సరస్వతి అన్నారు. సోమవారం ఝాన్సీ మహిళా జూనియర్ కళాశాలలో ర్యాగింగ్ యాక్ట్‌పై విద్యార్థులకు ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలలో ర్యాగింగ్‌కు పాల్పడితే జైలు శిక్ష తప్పదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆదినారాయణ, సురేష్, కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కె.జాన్ థామస్

ప్రజశక్తి-చీరాల

జాన్ థామస్

చీరాల విద్యుత్ శాఖ డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్‌గా కె.జాన్ థామస్ సోమవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన విజయవాడ లోడ్ మానిటరింగ్ సెల్ ఈఈగా పనిచేస్తూ బదిలీ మీద చీరాల వచ్చారు..గతంలో ఇక్కడ పని చేస్తున్న కె.సూర్యప్రకాష్ గుంటూరు విజిలెన్స్ ఈఈగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎడిఇ శ్రీనివాసరావు, విద్యుత్ శాఖ సిబ్బంది పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మాట్లాడుతున్న ఎంఇఒ సుబ్బయ్య

ఓరియంటేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-దరిశి

నోడల్ ఉపాధ్యాయులు ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయాలని తాళ్ళూరు మండల విద్యాశాఖాధికారులు సుబ్బయ్య, సుధాకరరావు అన్నారు. తాళ్ళూరులోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా స్మార్ టివి, ఐఫోపి ప్యానల్‌కు సంబంధించిన ఉపయోగాలు గురించి వివరించారు. రిసోర్స్‌పర్సన్‌గా ఖాజావలి, నరసింహారావులు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌గా చరణ్ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-రేపల్లె

తహశీల్దారు శ్రీచరణ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న దృశ్యం

రేపల్లె తహశీల్దారుగా జి శ్రీచరణ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. బాపట్ల ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై రేపల్లె విచ్చేశారు. బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ చరణ్‌కు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ బాధ్యతలు చేపట్టిన అనంతరం తహశీల్దార్ చరణ్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఎప్పటినుంచో పేరుకుపోయిన రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ప్రభుత్వం నుంచి వస్తున్న ప్రతీ పథకాన్ని ప్రజలకు అందించేలా తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని చెప్పారు.

తెలుగువారి హృదయాలలో చిరస్మరణీయుడు బాలు

ఎస్పీ బాలుకు ఘన నివాళి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఎస్పీ బాలసుబ్రమణ్యం పండిత, పామరుల చేత శభాష్ అనిపించుకున్న గాన గంధర్వుడు అని ఆల్ ఇండియా ఘంటసాల చైతన్య వేదిక అధ్యక్షులు కోట వెంకటేశ్వర్‌రెడ్డి కొనియాడారు. మహా గాయకుడు బాలు మూడో వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు కన్నడ తమిళ హిందీ భాషలలో 40 వేలకు పైగా గేయాలు ఆలపించి ప్రేక్షకుల మన్ననల్ని పొందారన్నారు. ఘంటసాల తర్వాత రెండో తరం మహాగాయకుడిగా బాలు ప్రత్యేకించి తెలుగువారి హృదయాల బాలు ఎల్లప్పుడూ చిరస్మరణీయుడుగా నిలిచిపోతారన్నారు. బాలు గాయకుడుగానే కాకుండా సంగీత దర్శకులుగా, నటులుగా, మిమిక్రీ ఆర్టిస్టుగా కూడా తన ప్రతిభను చాటారని వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జి నాగవరప్రసాద్, చిన్ని, సుభాని, అనిల్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

స్టాపర్స్ బోర్డులను అందజేస్తున్న నటరాజ్ జువెలరీ సిబ్బంది

పోలీస్ స్టేషన్‌కు నాలుగు స్టాపర్స్ బోర్డులు

ప్రజాశక్తి-వేటపాలెం

చీరాల నటరాజ్ జువెలరీ అధినేత కొత్తమాసు కుమార్ వేటపాలెం పోలీస్ స్టేషన్‌కు నాలుగు స్టాపర్ బోర్డులను సోమవారం బహూకరించారు. వేటపాలెం ఎస్ఐ జి సురేష్‌కు నటరాజ్ జ్యువెలరీ సిబ్బంది అందజేశారు. 216 జాతీయ రహదారిపై స్టాపర్స్ బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. ఈ సందర్భంగా సహకరించిన దాతలకు వేటపాలెం ఎస్ఐ సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైటర్ సీతారామరెడ్డి పాల్గొన్నారు.

చెరుకుపల్లి పోలీస్ స్టేషన్లో నిర్బంధంలో ఉన్న జనసేన నాయకులు

జనసేన నాయకుల నిర్బంధం

ప్రజాశక్తి-చెరుకుపల్లి: జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపు నిచ్చిన నేపథ్యంలో చెరుకుపల్లి మండల జనసేన నాయకులను పోలీసులు నిర్బంధించారు. 24వ తేదీ రాత్రి నుంచి 25వ తేదీ సాయంత్రం వరకు పోలీస్ స్టేషన్లో ఉంచారు. జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి మత్తి భాస్కరరావు, చెరుకుపల్లి మండల పార్టీ ఉపాధ్యక్షుడు మొఖమాట్లం పృథ్వీ, పార్టీ మండల కార్యదర్శి తాతా పోలేరయ్య తదితరులను నిర్బంధించారు. పార్టీ నాయకులను నిర్బంధించడాన్ని పార్టీ జిల్లా కార్యదర్శి భాస్కరరావు ఖండించారు. ప్రతిపక్షాల నోరు నొక్కుతున్న ఈ ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు.

అంగన్‌వాడీల అరెస్టు సిగ్గుచేటు

సమస్యలు పరిష్కరించమంటే నిర్బంధమా?: సిఐటియు ● రేపల్లె బస్టాండు సెంటర్‌లో రాస్తారోకో

రేపల్లెలో రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజాశక్తి-రేపల్లె

అంగన్‌వాడీ వర్కర్స్‌పై తీవ్ర నిర్బంధం, అక్రమ అరెస్టులని ఖండిస్తూ రేపల్లె బస్‌స్టాండ్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ మహిళా కార్యకర్తలను, రాష్ట్ర వ్యాప్తంగా వేలమందిని పోలీస్ స్టేషన్లో నిర్బంధించ టాన్ని నిరసిస్తూ జరిగిన రాస్తారోకోను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ మణిలాల్ మాట్లాడారు. ఇప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో వేతనాలు పెంచాలని, గ్రాట్యూటీ అమలు చేయాలని, అలానే ముఖ్య మంత్రి జగన్ ఎన్నికలకు ముందు ఇచ్చిన తెలంగాణ కన్నా ఎక్కువ వేతనాలు ఇస్తామన్నా హామీని అమలు చేయాలని లక్షమంది అంగన్‌వాడీలు విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేయటానికి సిద్ధపడ్డారన్నారు. అయితే చేతకాని ప్రభుత్వం ఆదివారం నుంచి మహిళల ఇళ్లకు పోలీసులను పంపి నోటీసులు ఇచ్చి బెదిరించడం దుర్మార్గమని పేర్కొన్నారు. చాలాచోట్ల పోలీస్ స్టేషన్లలో నిర్బంధించారు. విజయవాడ చేరుకున్న వేల మంది అంగన్‌వాడీ వర్కర్లను అరెస్టు చేసి విజయవాడలోని పోలీస్ స్టేషన్లలో నిర్బంధించటం సిగ్గుచేటని విమర్శించారు. ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. సంక్షేమ ప్రభుత్వం అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రికి అంగన్‌వాడీ వర్కర్స్, మహిళల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. పోలీసుల ద్వారా ప్రభుత్వాన్ని నడుపుకునే దుస్థితికి రాష్ట్రం దిగజారిపోయిందని విమర్శించారు.

వేటపాలెం: చలో విజయవాడకు పిలుపునిచ్చిన అంగన్‌వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. ఎక్కడికక్కడ అరెస్టుల పరంపర కొనసాగింది. వేటపాలెం స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్‌వాడీలను సోమవారం తెల్లవారుజామునే పోలీసులు ఇళ్లకెళ్లి అరెస్టులు చేశారు. కొందరు అంగన్‌వాడీ కార్యకర్తలు పోలీసుల కళ్లుగప్పి రైళ్లలో, బస్సుల్లో విజయవాడ చేరుకున్నారు. పోలీసులు రైల్వే స్టేషన్ల వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయినవారిలో అంగన్‌వాడీ నాయకురాళ్లు బ్యూలా, బుల్లెమ్మాయి ఉన్నారు.

చీరాల: అంగన్‌వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో సీఎం జగన్ మాట తప్పి మడమ తిప్పాడని సిఐటియు కార్యదర్శి ఎం వసంతరావు అన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం సోమవారం విజయవాడలో చేపట్టిన మహాధర్నాను అడ్డుకునేందుకు అంగనవాడీ కార్యకర్తలను నిర్బంధించడం, అరెస్టు చేయడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి రాకముందు జగన్మోహన్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రం కన్నా వెయ్యి రూపాయలు అదనంగా అంగన్‌వాడీ కార్యకర్తలకు అందిస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే లేదన్నారు.

ఎఫ్ఆర్ఎస్ మరియు వివిధ రకాల యాప్‌లను రద్దుచేసి ఒకే యాప్ ద్వారా విధులు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. తక్షణమే సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్‌వాడీలకు గ్రాట్యూటీని రాష్ట్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు ఎన్ బాబూరావు మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని అన్నారు. అంగన్వాడీ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని, లేకుంటే రాబోయే రోజుల్లో ఆందోళనలు మరింతగా ఉధృతం చేస్తామన్నారు.

అంగన్‌వాడీల అరెస్టు అమానుషం: గొట్టిపాటి

ప్రజాశక్తి-అద్దంకి: మహిళలనే విచక్షణ లేకుండా అంగన్‌వాడీ కార్యకర్తలపై పోలీసులు అమానుషంగా ప్రవర్తించడం సిగ్గుచేటని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. విజయవాడలో రైల్వే స్టేషన్ నుంచి వస్తున్న వందలాది మందిని అరెస్టు చేసి పోలీసు స్టేషన్లు, కళ్యాణ మండపాల్లో నిర్బంధించడం అప్రజాస్వామిక చర్య అని విమర్శించారు. అంగన్‌వాడీ ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని ఉద్యోగ సంఘాలు ఐక్యంగా విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేయడానికి వెళ్తున్న వారిని ఎక్కడికక్కడ అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. నాడు పాదయాత్రలో వేతనాలు పెంచుతామని జగన్‌రెడ్డి వైసిపి ప్రభుత్వం హామీలిచ్చి అధికారంలోకి రాగానే మాట తప్పి మడమ తిప్పిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్బంధాన్ని అన్ని పార్టీలు, సంఘాలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్క రించాలని, అరెస్టయిన అంగన్‌వాడీ కార్యకర్తలను తక్షణమే విడుదల చేయాలని ఎమ్మెల్యే గొట్టిపాటి డిమాండ్ చేశారు.

రాష్ట్రం కోసం కష్టపడటమే చంద్రబాబు తప్పా?

ఓటు హక్కుతో అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెబుదాం ● టిడిపి బాపట్ల పార్లమెంటు అధ్యక్షుడు ఏలూరి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్, పర్చూరు

నిలవ నీడలేని ఆంధ్రప్రదేశ్ కోసం అహోరాత్రులు శ్రమించి, రాష్ట్రానికి దశ దిశ చూపి ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలపడం, రాష్ట్రం కోసం అహర్నిశలు శ్రమించడమే చంద్రబాబు చేసిన తప్పా అని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రశ్నించారు. సోమవారం మార్టూరు, పర్చూరు మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. పలు కుటుంబాలను పరామర్శించి ఆయన ధైర్యం కల్పించారు. ఇటీవల మృతి చెందిన పలువురి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏలూరి మాట్లాడుతూ.. ప్రజల్లో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కుట్రలతో అక్రమ కేసులో ఇరికించారని మండిపడ్డారు. చంద్రబాబు అరెస్ట్ అక్రమమని ప్రపంచం మొత్తం తెలిసిపోయిందన్నారు. చంద్రబాబును తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యకర్తలు ఈ అరాచక ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అరాచక అక్రమ దౌర్జన్యాలకు పాల్పడుతున్న వైసిపి వచ్చే ఎన్నికల్లో ఖాళీ కావడం ఖాయం అన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

బాపట్ల: రాష్ట్రంలో రైతు రాజ్యం తెస్తానని జగన్మోహన్‌రెడ్డి రాక్షస పాలన సాగిస్తున్నాడని తెలుగుదేశం పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్రవర్మ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టినందుకు నిరసనగా నరేంద్రవర్మ ఆధ్వర్యంలో సోమవారం బాపట్ల టిడిపి కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సంఘీభావ రిలే నిరాహార దీక్షల్లో తెలుగు రైతు విభాగం నాయకులు దీక్షల్లో కూర్చుని సంఘీభావం తెలిపారు. వైసిపి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని చెప్పుకుంటూ రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ రాక్షస రాజ్యం సాగిస్తోందని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి పైశాచిక ఆనందం కోసం నిరాధారమైన కేసులో చంద్రబాబు పేరు ఇరికించి జైలుకు పంపారన్నారు. త్వరలోనే మచ్చలేని నాయకుడిగా జైలు నుంచి చంద్రబాబు బయటకు వస్తారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు విసిగిపోయారన్నారు. దీక్షలో పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు, నరేంద్రవర్మ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.



మార్టూరులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్లలో రిలే దీక్షలను ప్రారంభిస్తున్న వేగేశన నరేంద్రవర్మ

17వ రోజు టిడిపి నిరసన

కారంచేడు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం అన్యాయమని, వెంటనే ఆయనను విడుదల చేయాలని కోరుతూ కారంచేడు గ్రామ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు సోమవారం నిరసన దీక్షలు నిర్వహించారు. పర్చూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యార్లగడ్డ అక్కయ్య చౌదరి ఆధ్వర్యంలో సోమవారం జరిగిన నిరసన కార్యక్రమం 17వ రోజుకు చేరింది. ఈ నిరసన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వైసిపి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రబాబునాయుడును బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కంభంపాటి నరేంద్ర, పాతూరి ఆదిలక్ష్మి, పి వెంకటేశ్వర్లు, రామచంద్రరావు, పలేటి హరి, బోడావుల గన్, గాంధీ, చిట్టియ్య, పేర్ని ఆంజనేయులు, లావు శ్యామ్, సుబ్బయ్య, యార్లగడ్డ శ్రీలక్ష్మి, కొల్లా రమాదేవి, నువ్వుల కోటమ్మ, పేర్ని అంజన, పోతిని హైమవతి, కోడూరి చింపరమ్మ, పార్వతి, యార్లగడ్డ పద్మావతి, తాళ్లూరి అనిల్ కుమార్, కొల్లా భాస్కరరావు, బోయన శీను తదితరులు పాల్గొన్నారు.

'మేము సైతం బాబుతోనే' దీక్షలో గీత కార్మికులు

రేపల్లె: టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పార్టీ శ్రేణులు చేపట్టిన రిలే దీక్షలు 12వ రోజుకు చేరాయి. ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు కల్లు గీత కార్మికులు దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గీత కార్మికుల నాయకులు చెన్ను నాగమల్లేశ్వరరావు మాట్లాడారు. చంద్రబాబు అరెస్టు నేపథ్యంలో అనూహ్యరీతిలో ప్రజలు మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ నియంతృత్వ పాలనకు ప్రజలు చరమగీతం పాడతారని హెచ్చరించారు. ఈ మేరకు, మేము సైతం బాబుతోనే, టీడీపీతోనే రాష్ట్ర భవిష్యత్ అని, సైకో పోవాలి.. సైకిల్ రావాలని పెద్దఎత్తున నినాదాలు చేశారు. దీక్షలో టీడీపీ లీగల్ సెల్ నాయకులు వై ధర్మతేజ, వెనిగళ్ల సుబ్రమణ్యం, నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై నిర్బంధం దుర్మార్గం

- సిఐటియు నేతలు

- కలెక్టరేట్ వద్ద నిరసన

ఒంగోలులో కలెక్టరేట్ వద్ద నిరసన తెలపుతున్న అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వ నిర్బంధం దుర్మార్గమని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనవాసులు విమర్శించారు. అంగన్‌వాడీ ఉద్యమంపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలోకలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జి.శ్రీనివాసులు మూట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు రోజులుగా అంగన్‌వాడీల ఉద్యమంపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించినట్లు తెలిపారు. జిల్లాలో వందలాది మందికి నోటీసులు అందజేసినట్లు తెలిపారు. పొదిలి, సిఎస్‌పురం, కనిగిరి, ముండ్లమూరు ఒంగోలు తదితర మండలాల్లో సిఐటియు నాయకులను స్టేషన్ తీసుకెళ్లి రాత్రి 10, 11 గంటల వరకు ఉంచారన్నారు. రాత్రి సమయంలో అంగన్‌వాడీల ఇళ్ల వద్దకు వెళ్ళి స్టేషన్ కి రావాలని వారిని మానసికంగా ఒత్తిడికి గురిచేశారన్నారు. గతంలో అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, నాలుగేళ్ళుగా అమలు చేయకపోవడంతో ఈ పోరాటం చేయాల్సి పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ఎఐటియుసి మాజీ జిల్లా అధ్యక్షుడు ఎస్‌డి.సర్దార్, అంగన్‌వాడీ నాయకులు పి. మాధవి, ఎన్.రామాంజమ్మ, విజయ కుమారి, ఎ. అంజమ్మ, యు. రజిని, అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **పొదిలి :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించకపోగా, హామీల అమలుకోసం శాంతియుతంగా పోరాడుతున్న అంగన్‌వాడీలను రాష్ట్ర ప్రభుత్వం అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిఐటియు ప్రకాశం జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.రమేష్ తెలిపారు. అంగన్‌వాడీల అరెస్టులను ఖండిస్తూ తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్‌వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా రూ.1000 రూపాయలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. తర్వాత ఆ హామీ గురించి పట్టించుకోలేదన్నారు. అనంతరం తహశీల్దారు అశోక్ కుమార్ రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో

వెలిగండ్లలో ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పొదిలి ప్రాజెక్టు అధ్యక్షురాలు యం.శోభారాణి, నాయకులు అరుణజ్యోతి, లక్ష్మీదేవి, జ్యోతి, రవణమ్మ పాల్గొన్నారు. **గిద్దలూరురూరల్ :** అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జెఎసి ఆధ్వర్యంలో చలో విజయవాడ పిలుపునిచ్చారు. దీంతో పోలీసులు ఎక్కడిక్కడే అంగన్‌వాడీలను అరెస్టు చేశారు. పోలీసుల అరెస్టును ఖండిస్తూ తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహశీల్దారు సీతారామయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. ఆవులయ్య మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చాక ఆ హామీలు అమలు చేయకుండా పోలీసు నిర్బంధం ప్రయోగించి అంగన్‌వాడీలను భయభ్రాంతులకు గురి చేస్తుందన్నారు. అంగన్‌వాడీలకు పనిభారం తగ్గించాలన్నారు. రాజకీయ నాయకుల వేధింపులు అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఎ.మున్నా,

సిఎస్‌పురంలో పోలీసుస్టేషన్ ఉన్న అంగన్‌వాడీలు

అన్నమ్మ, బి.రత్నమ్మ, వరలక్ష్మి, విజయ, కొండమ్మ, దేవమ్మ , గిద్దలూరు, రాచర్ల,కొమరోలు మండలాలకు చెందిన అంగన్‌వాడీలు పాల్గొన్నారు. **పామూరు :** అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని సిఐటియు మండల కార్యదర్శి కె.మాల్యాద్రి తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు .ఈ సందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు అంగన్‌వాడీలకు వేతనం తెలంగాణా కన్నా అదనంగా రూ.1000 ఇస్తామని హామీ ఇచ్చి గెలిచిన తరువాత పట్టించుకోలేదన్నారు. చలో విజయవాడకు వెళ్లకుండా అంగన్‌వాడీలను పోలీసులు నిర్బంధించడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు అధ్యక్షుడు అల్లాభక్షు, అంగన్‌వాడీలు రాజ్యలక్ష్మి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. **సిఎస్ పురంరూరల్ :** చలో విజయవాడకు వెళ్లకుండా అంగన్‌వాడీలను పోలీసులు అరెస్ట్ చేశారు. చలో పాల్గొన వద్దని కోరుతూ రెండు రోజుల నుంచి అంగన్‌వాడీల పోలీసులు నోటీసులు అందజేశారు. ఈ క్రమంలో సిఐటియు మండల అధ్యక్షురాలు షేక్ రఫియా, అంగన్‌వాడీల నాయకులు అనురాధ, నారాయణమ్మ, పెద్దక్క తదితరులు పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌లో ఉంచారు. మధ్యాహ్నం తర్వాత ధర్నాకు వెళ్ళబోమంటూ వాళ్ళ వద్ద హామీ తీసుకుని ఇళ్లకు పంపారు. **వెలిగండ్ల :** అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అంగన్‌వాడీల యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఇస్తున్న గౌరవ వేతనం చాలక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని అనేక సార్లు ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకుడు రాయల మాలకొండయ్య మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా 2020లో నూతన విద్యా విధానం తీసుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాని విద్యావిధానాన్ని అమలు చేసేందుకు 172 సర్క్యులర్ తీసుకొచ్చినట్లు తెలిపారు. అంగన్‌వాడీల ప్రమోషన్ల విషయంలో రాజకీయం జోక్యాన్ని అరికట్టాలన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు రమేష్ వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు అనిశెట్టి నారాయణమ్మ, రెడ్డమ్మ తిరుపతమ్మ, గొర్రెమోచ్చు షలోమి, తాతపూడి ప్రమీల, వెంకట శ్రీలక్ష్మి, శారద ,నాగేంద్రమ్మ, పాప బత్తిని ఆదిలక్ష్మి, రాయల రమాదేవి, మల్లేశ్వరి, దొడ్డ హైమావతి, వరలక్ష్మి, మరియమ్మ, అరుణ పాల్గొన్నారు.**కనిగిరి :** అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పిసి. కేశవరావు డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలపై ప్రభుత్వ

పామూరులో ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ సిఐటియు, ఐద్వా, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలన్నారు. జీవితంలో సగం పెన్షను ఇవ్వాలన్నారు. ఫేస్ యాప్ రద్దు చేసి, పని భారం తగ్గించాలని కోరారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సమర్ధవంతంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రసన్న, బషీరా ,యు.పిచ్చయ్య ,ప్రసాద్, ఖాదర్ వలీ ,వెంకటరెడ్డి ,నాగయ్య, ఏడుకొండలు , టోపీవలి పాల్గొన్నారు.**మార్కాపురం :** సమస్యలు పరిష్కరించాలని మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

గిద్దలూరులో ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

కనిగిరిలో మాట్లాడుతున్న పిసి. కేశవరావు

పొదిలిలో ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

కమిషనర్ స్పందనకు 17 అర్జీలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 17 అర్జీలు వచ్చాయి. పట్టణ ప్రణాళిక విభాగానికి సంబంధించి మూడు అర్జీలు, టీడ్కో ఇళ్లకు సంబంధించి ఆరు అర్జీలు, పారిశుధ్య విభాగానికి సంబంధించి నాలుగు అర్జీలు, రెవెన్యూ విభాగానికి సంబంధించి రెండు అర్జీలు, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి రెండు అర్జీలు అందాయి. విభాగాల వారీగా అందిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని కమిషనర్ ఆయా సెక్షన్ల అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు కార్పొరేషన్ కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆర్ఐ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

మార్కాపురం ఆర్ఐగా ఆర్‌వి. సుబ్బారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సేతుమాధవన్ వద్ద సిసిగా పని చేశారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఉద్యోగోన్నతిలో భాగంగా ఆయన ఆర్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్ఐ సుబ్బారావును విఆర్ఒలు మార్యదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విఆర్ఒల అసోసియేషన్ అధ్యక్షుడు సుబ్బారామిరెడ్డి, చలమారెడ్డి, దూదేకుల గాలీబ్, దందా రమణారెడ్డి, షేక్ బడేసాహెబ్, షేక్ షరీఫ్, మక్బాల్, భాస్కరరావు తదితతరులు పాల్గొన్నారు.

విజేతలకు అభినందనలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మార్కాపురంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇగ్నైట్ యంగ్ మైండ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 23న జిల్లా స్థాయిలో వ్యాసరచన, క్విజ్, ఫోక్ డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పెద్దదోర్నాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన సి హెచ్.గాయత్రి (పదవ తరగతి), షేక్ మాజ్ (తొమ్మిదవ తరగతి) బందం క్విజ్ పోటీల్లో జిల్లా స్థాయిలో తతీయ బహుమతి సాధించినది. విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్‌తో రూ. 5000 నగదు బహుమతి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్‌వి.నారాయణరెడ్డి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బయాలజీ ఉపాధ్యాయుడు కిరణ్ కుమార్, యోగ ఉపాధ్యాయుడు చందు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి-పుల్లలచెరువు

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి యండ్రపల్లి పంచాయతీ కార్యదర్శి నలగాటి ఆత్మనంద సత్యనారాయణ నాయుడు తెలిపారు. మండల పరిధిలోనియండ్రపల్లి గ్రామంలో సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మనంద నాయుడు మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు అందరం కలిసి కట్టుగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సార్డ్స్ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ మారుతి కష్ణ, సర్పంచి అరుణ, డిజిటల్ అసిస్టెంట్ నారు రామిరెడ్డి పాల్గొన్నారు.

ఉసిరి చెట్టు అరుగు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-వేటపాలెం

మండలంలో ప్రముఖ దేవస్థానం కనక నాగవరపమ్మ అమ్మవారి ప్రాంగణంలో ఉసిరి చెట్టు చుట్టూ అరుగు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం మాజీ చైర్మన్ అచించెట్టి భానుమూర్తి మాట్లాడుతూ దాదాపు 60,000 రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. దాతలు పాటిబండ్ల నరసింహారావు జ్ఞాపకార్థం ధర్మపత్ని రత్నం, వీరి కుమారుడు కోటేశ్వరరావు ధర్మపత్ని సునీత 30 వేల రూపాయలు చెరుకూరి చంద్రశేఖర్ జ్ఞాపకార్థం ధర్మపత్ని జయశ్రీ వీరయ్య చౌదరి ధర్మపత్ని సుష్మ 30 వేల రూపాయలు ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జీవీఎల్ కుమార్, ధర్మకర్త బండ్ల బాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

అవయవదానంపై అవగాహన

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ప్రపంచ ఫార్మసిస్ట్ దినోత్సవం సందర్భంగా ఇంకొల్లు డిసిఆర్ఎం ఫార్మశీ కళాశాల విద్యార్థులు సోమవారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ వేణు మాట్లాడుతూ అవయవదానం ఎంతో గొప్పదని అన్నారు. ఆరోగ్యవంతులు, అనారోగ్యవంతులు అందరూ అవయవదానం చేయవచ్చన్నారు. ఆరోగ్యకరమైన అవయవాలను అవయవ మార్పిడిలోనూ, పరిశోధనలోనూ, అనారోగ్యకరమైన వాటిని పరిశోధనలో ఉపయోగిస్తారని వివరించారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రిన్సిపాల్‌ను, విద్యార్థులను కళాశాల డైరెక్టర్ చిలుకూరి శ్రీధర్‌రావు అభినందించారు. అవగాహన కార్యక్రమంలో ఫార్మశీ విభాగాధిపతి డాక్టర్ ప్రదీప్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

పిహెచ్‌సిల్లో సిబ్బంది అందుబాటులో ఉండాలి

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సీజనల్ జ్వరాలతో బాధపడుతున్న వారికి తగిన చికిత్సలు అందించాలని సిపిఎం మండల నాయకుడు బొనిగల సుబ్బారావు కోరారు. సోమవారం ఆయన కొల్లూరు ప్రభుత్వ వైద్యశాలను సందర్శించి డాక్టర్ రవితో మాట్లాడారు. కొల్లూరు మండల పరిసర గ్రామాలలో వర్షాలు అధికంగా ఉండడం వల్ల దోమకాటుతో ప్రజలకు సీజనల్ జ్వరాలు అధికంగా ఉన్నాయి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం కోసం వస్తే పరిసరాలు చూస్తే అక్కడ ఉన్న మురుగులోని దోమల దెబ్బకు జ్వరం పెరగటం తప్ప తగ్గే పరిస్థితి లేకపోవడం గమనార్హం. ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం లేక జ్వరాలతో బాధపడుతున్న ప్రజలు మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ హాస్పటల్ వైపు మొగ్గుచూపుతున్నారు. ప్రైవేట్ హాస్పటల్ వారు ప్రజల నుంచి వేల రూపాయలు దండుకుంటున్నారు. అందువలన సంబంధిత ప్రభుత్వ వైద్య అధికారులు స్పందించి ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలలో ప్రజలకు మెరుగైన వైద్యం అందేలా మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని సుబ్బారావు కోరారు.

క్లాప్ మిత్రలకు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-కారంచేడు

స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో భాగంగా సోమవారం క్లాత్ మిత్రలకు ఉచిత వైద్య శిబిరం జరిగింది. కారంచేడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఈ శిబిరం నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి అంజయ్య తెలిపారు. పంచాయతీలో ఉన్న క్లాప్ మిత్రలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

'యోగా'కు చందలూరు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-పంగులూరు: రాష్ట్రస్థాయి యోగా పోటీలకు, మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. ఒంగోలులోని పింగళి కోదండ రామయ్య సంస్కృతాంధ్ర ఓరియంటల్ పాఠశాలలో ఈ నెల 24వ తేదీ ఆదివారం జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీలలో చందలూరు పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు అండర్-14 విభాగంలో, అండర్-17 విభాగంలో పాల్గొన్నారు. అండర్-14 విభాగంలో చందలూరు విద్యార్థులు ఎన్ శృతి, ఎమ్ వెంకటేష్, స్టాండ్ బై కింద జి శశికుమార్, అండర్-17 విభాగంలో సుప్రియ బహుమతులు సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

మరోమారు ముంపులో విఠలేశ్వర నగర్

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు విఠలేశ్వర నగర్ కాలనీ మరోమారు ముంపునకు గురయింది. గ్రామంలో కాలనీకి చుట్టుపక్కల కురిసే వర్షపునీరు ఈ కాలనీకే చేరుతోంది. అసలే లోతట్టు ప్రాంతం, దానికి తోడు కాలనీ పక్కగా వెల్లటూరు ఛానల్ సాగునీటి కాలువ కూడా పారుతుండటంతో కాలనీకి ఊటనీరు దిగి మరింత ముంపునకు గురవుతోందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీ ఏర్పడి సుమారు 25 సంవత్సరాలు గడుస్తోంది. అప్పట్నుంచి పూర్తి స్థాయిలో మెరకలు గాని, రహదారులు గాని లేకపోవటం వలన ఏటా ఏ కొద్ది వర్షం కురిసినా ముంపునకు గురై కాలనీలో నివాసం ఉంటున్న ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఈ యేడాది ఇప్పటికే మూడుసార్లు వర్షానికి ముంపుకు గురికాగా ప్రస్తుతం సాగునీటి కాలువ వలన నీరు చేరి రహదారులు మునిగిపోవడమే కాక గృహాలను సైతం చుట్టుముట్టిందని వాపోతున్నారు. కాలనీకి సమీపంలో ఉన్న పంచాయతీ చెరువుకు కాలువ నుంచి

భట్టిప్రోలు విఠలేశ్వర కాలనీలో రహదారిపై నిలిచిన నీరు

నీటిని పెట్టుకునేందుకు తూములు ఏర్పాటు చేయబడి ఉన్నాయి. గత వర్షానికి నిలువ ఉన్న నీటిని మంత్రి నాగార్జున చొరవతో వెల్లటూరులో ఉన్న కాలువ లాకులు బిగించి కాలనీలో నీటిని కాలువలోకి మళ్లించారు. కానీ ఆ కాలువలో ఉన్న తూములు బిగించకపోవడం వలన కాలువలకు నీరు ఉధృతంగా పారటంతో తూముల ద్వారా సాగునీరు చేరి కాలనీ ముంపునకు కారణమైందని వ్యాఖ్యానిస్తున్నారు. అంతేకాక పంచాయతీ చెరువును చేపల కోసం పాట పాడుకున్న లీజుదారుడు కూడా చెరువుకు ఏర్పాటు చేసిన కాలువ తూములను ఎప్పటికప్పుడు సరి చూసుకోకుండా వదిలివేయడం వలన వర్షం లేకపోయినా కాలనీ మునిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 200 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్న ఈ కాలనీలో రహదారులు సైతం నీటిలో మునిగిపోవటం వలన నీటి ద్వారా పాములు గృహాల్లోకి ప్రవేశిస్తున్నాయని, స్కూలు పిల్లలు వెళ్లడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు చొరవ తీసుకొని కాలనీని ముంచెత్తిన నీటిని బయటకు మళ్లించేందుకు చర్యలు తీసుకోవాలని కాలనీ ప్రజలు కోరుచున్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కోట శ్రీనివాసరావు మాట్లాడుతూ కాలనీకి రహదారులు ముంపునకు గురయ్యాయని, సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని అన్నారు.

సిపిఎం రద్దు కోరుతూ ఆందోళన చేస్తున్న ఫ్యాప్టో నాయకులు

సిపిఎస్ రద్దు కోరుతూ ఆందోళన

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

సిపిఎస్ రద్దు కోరుతూ సోమవారం బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో, ఎపిసిపిఎస్ఇఎ ఏ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన పాత పెన్షన్ విధానం అమలు చేయకుండా జీపీఎస్ అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ధర్నా నిర్వహించారు. అనంతరం బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్‌బాషాకు జిపిఎస్ రద్దు కోసం మెమొరాండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో బాపట్ల సెక్రటరీ జనరల్ సిహెచ్ టీవి సురేష్, ఫ్యాప్టో, ఎపిసిపిఎస్ఇఎ రాష్ట్ర నాయకులు గుర్రం మురళీమోహన్, నాయకులు జి అమర్నాథ్, అడుగుల శ్రీనివాసరావు, పిడి సోషలిజం, సయ్యద్ చాంద్‌బాషా, నూర్‌బాషా సుభాని, ఏ శేఖర్‌బాబు, ఎన్ సురేష్‌బాబు, షేక్ జానీ బాషా, బండి బిక్షాలు బాబు, జె కోటేశ్వరనాయక్, కె జోసఫ్ జయకుమార్, బాజీ పఠాన్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలలో బోదవాడ విద్యార్థినికి బహుమతి

ప్రజాశక్తి-పంగులూరు: పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై జరిగిన క్విజ్ పోటీలో, మండలంలోని బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన భవనం శివాని మొదటి బహుమతిని సాధించింది. రెండో బహుమతిని పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి రాయని సాంబశివ, మహేష్ గెలుపొందగా, మూడో బహుమతిని చందలూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన కట్టా వంశీకృష్ణ సాధించారు. ఆంధ్రప్రదేశ్ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారి ఆదేశాల మేరకు, బాపట్ల జిల్లా విద్యాశాఖ అధికారి సూచనలతో టిసిఎస్ వారిచే జాతీయ స్థాయి గ్రామీణ ప్రాంత 8,9,10 తరగతుల విద్యార్థులకు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై క్విజ్ పోటీలు నిర్వహించారు. కేవలం గ్రామీణ ప్రాంత విద్యార్థులు మాత్రమే ఈ పోటీల్లో పాల్గొనాలని ఉన్నతాధికారుల ఆదేశం.

వాలీబాల్ జట్టుకు భట్టిప్రోలు విద్యార్థులు ఎంపిక

ఎంపికైన విద్యార్థినులతో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు: వేమూరు నియోజకవర్గం చుండూరు మండలం యడ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన నియోజకవర్గస్థాయి వాలీబాల్ పోటీలలో టిఎం రావు ఉన్నత పాఠశాలకు చెందిన 11 మంది విద్యార్థులు జిల్లా జట్టులో ఆడేందుకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం సి రామకోటేశ్వరరావు తెలిపారు. అండర్-17కు ఏడుగురు, అండర్-14కు నలుగురు విద్యార్థినులు ఎంపికయ్యారన్నారు. వీరిలో షబీనా, సుధాశ్రీ, హరిత, హేమ శ్రీవల్లి, పూజ, నఫీజా బేగం, షాజియా, రజియా, అక్షయ, రఫీత్, షహనాజ్‌లు జిల్లా జట్టులో ఆడనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు క్రీడ ఉపాధ్యాయులు అనూల్ హక్, చేబ్రోలు శ్రీనివాసరావులతో పాటు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ పి మల్లికార్జునరావు, ఇతర ఉపాధ్యాయులు ఉన్నారు.

వినాయక నిమజ్జనంలో చనిపోయిన

ఇద్దరి కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

ఆర్‌డిఒ పార్థసారథికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-రేపల్లె

నిమజ్జనం చేస్తున్న పెనుమూడి నది వద్ద ప్రభుత్వ అధికారుల వైఫల్యం వల్ల ప్రమాదంలో చనిపోయిన పడమటి విజయ్, కొండేటి వెంకటేశ్వరరావు కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, గ్రీవెన్స్ సందర్భంగా ఆర్డీఓ కార్యాలయం వద్ద సీపీఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపి ఆర్డీఓ జె పార్థసారథికి వినతిపత్రం అందించారు. అనంతరం సీపీఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్ మణిలాల్ మాట్లాడుతూ రేపల్లె మండలం పరిధిలో పెనుమూడి నది వద్ద వినాయక నిమజ్జనాలు గత కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్నాయన్నారు. గతంలో తహశీల్దారు పర్యవేక్షణలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్ళు, గ్రామ పంచాయతీ, అగ్నిమాపక సిబ్బంది, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఉండి డ్యూటీలు నిర్వహించేవారు. కానీ ఈ వినాయక చవితి నిమజ్జనాలలో ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు, ప్రణాళిక ప్రకారం లేకపోవటం, ఏ శాఖ వారు కూడా ఆరోజు విధులు నిర్వర్తించకపోవటంతో రేపల్లె పట్టణానికి చెందిన ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోయారన్నారు. ప్రభుత్వం నుంచి బాధ్యత తీసుకొని ప్రమాదంలో చనిపోయిన ఆ కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వై కిషోర్, కె ఆశీర్వాదం, కెవి లక్ష్మణరావు, కె రమేష్, అగస్టీన్, కె గోపి, ఎల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై విఓఏలకు శిక్షణ

ప్రజాశక్తి-పంగులూరు

డ్వాక్రా గ్రూపు సభ్యులు గ్రూపులకు పొదుపు డబ్బులు ఎలా చెల్లిస్తున్నారో, గ్రూపులు కూడా గ్రామ సంఘానికి పొదుపు డబ్బులు అదే విధంగా చెల్లించాలని పంగులూరు మండల ఏపిఎం జ్యోతి ప్రసాద్ కోరారు. పంగులూరులోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌పై విఓఏలకు, వివో అధ్యక్షులకు సోమవారం శిక్షణ జరిగింది. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపిఎం జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ పొదుపు చెల్లించడంతోపాటు, సొంత నిధులు పెంచుకోవాలని అన్నారు. ఎంఎస్ ప్రెసిడెంట్, డీపీఎం, సీసీలు, శ్రీనిధి మేనేజర్, వివోఏలు పాల్గొన్నారు.

ఘనంగా ఫార్మసిస్ట్ డే వేడుకలు

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఫార్మశీలో ఫార్మసిస్ట్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించినట్లు కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటనలో తెలియజేశారు. ఫార్మసిస్ట్ డే సందర్భంగా కళాశాలలో ఫార్మసిస్ట్ డే వేడుకలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వివి నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచంలో అత్యున్నత వృత్తులలో ఫార్మశీ మూడోదని, అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులను గడించిన వృత్తి అని తెలిపారు. సమాజంలో ఫార్మశీ ప్రముఖ పాత్ర వహిస్తున్నదని తెలిపారు. ఔషధాల పరిశోధన, తయారీ, పంపిణీలలో ఫార్మశిస్ట్ పాత్రమరువలేనిదని తెలిపారు. సరియైన ఔషధం సరియైన సమయంలో రోగికి అందజేసినట్లయితే రోగి ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ సి సుబ్బారావు మాట్లాడారు. డి సాంసన్ ఆస్ట్రియేల్ ఫార్మశిస్టుల ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఫార్మసిస్ట్ డే సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి బి. గోరు కన్వీనర్‌గా వ్యవహరించారు. ఆర్‌వి రమణమూర్తి, మేనేజర్ (అడ్మినిస్ట్రేటివ్), అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపి అధికారంలోకి రాకుండా అడ్డుకోలేరు

టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ

ప్రజాశక్తి-మార్కాపురం

మాజీ సిఎం చంద్రబాబు, టిడిపి నేతల అక్రమ అరెస్టులతో వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాకుండా వైసిపి నేతలు అడ్డుకోలేరని టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు హెచ్చరించారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ స్థానిక పవర్ ఆఫీసు ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం నాటి దీక్షల్లో వక్కలగడ్డ మల్లికార్జునరావు, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల రామిరెడ్డి పాల్గొన్నారు. కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పాలనలో అరాచకాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రశ్నించే వారిని, వారి తప్పులను ఎత్తిచూపే వారిని జైల్లో పెట్టి ప్రశ్నించే గొంతులు నొక్కుతున్నారన్నారు. ప్రజలకు మంచి పాలన అందించాలన్నారు. ప్రతిపక్షంపై దాడులు తగవన్నారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, నాయకులు పి హెచ్‌జఖాన్, నాలి కొండయ్య, పఠాన్ నాగూర్, ఇబ్రహీం, కాకర్ల శ్రీనివాసులు, డి.మస్తానయ్య పాల్గొన్నారు. **కొండపి :** వైసిపి ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా 2024 ఎన్నికల్లో టిడిపి విజయం ఖాయమని టిడిపి రాష్ట్ర నాయకుడు కొర్రపాటి వసంతరావు, మండల అధ్యక్షుడు బి.యలమందనాయుడు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి యూత్ మండల అధ్యక్షుడు కాలేషా, నాయకులు తిప్పరెడ్డి కృష్ణారెడ్డి, గుండపనేని రామూర్తి నాయుడు, దామా మురళి, నన్నూరి సుబ్బరామయ్య, బి.సోమయ్య, వై. పెద్దోడు, వీరాస్వామి, అబ్బిరెడ్డి, కె.మల్లికార్జునరావు,ఎం.రాంబాబు, పోకూరి సుధాకర్ పాల్గొన్నారు. **యర్రగొండపాలెం :** టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడును వెంటనే విడుదల చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు కోరారు. చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ టిడిపి ఆధ్వర్యంలో ఏడో రోజు సోమవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు చేకూరి సుబ్బారావు, పయ్యావుల ప్రసాద్, నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, శనగా నారాయణరెడ్డి, చిట్టేల వెంగళరెడ్డి, చేకూరి ఆంజనేయులు, షేక్ జిలాని, షేక్ మస్తాన్‌వలి, షేక్ వలి, గురిజేపల్లి జిలాని, తోటా మహేష్ నాయుడు, ఎంఎ ప్రసాద్, కోట్ల గోవిందు, షేక్ ఇస్మాయిల్, చేదూరి కిశోర్, అనుమాలశెట్టి సుబ్బారావు, లక్ష్మయ్య పాల్గొన్నారు. **గిద్దలూరు :** రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి పతనం మొదలైందని టిడిపి గిద్దలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ టిడిపి యువత ఆధ్వర్యంలో 13వ రోజు సోమవారం రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. ఈ దీక్షలకు అశోక్‌రెడ్డి సంఘీభావం తెలిపి మాట్లాడారు. వైసిపి ప్రభుత్వ అవినీతి, అన్యాయాలను ప్రశ్నించే వారిపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలు, రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి రాష్ట్ర సంపదను దోచుకోవటమే పనిగా పెట్టుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మార్తాల సుబ్బారెడ్డి, జడ్‌పిటిసి బుడతా మధుసూదన్ యాదవ్, రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి షేక్ పెద్ద మస్తాన్, టిడిపి పార్లమెంట్ నాయకులు కేతం శ్రీను, షేక్ మహబూబ్ బాషా, గోపిరెడ్డి జీవనేశ్వర్ రెడ్డి, టిడిపి రాచర్ల మండల అధ్యక్షుడు కటికే యోగానంద్, కుసుమాల మహానంది యాదవ్, టిడిపి యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురంలో కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలుపుతున్న నాయకులు

గిద్దలూరులో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

యర్రగొండపాలెంలో మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

మార్కాపురంలో ట్రాఫిక్ కష్టాలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో జనాభా నానాటికీ పెరుగుతోంది. అదేవిధంగా వాహనాల సంఖ్య పెరుగుతోంది. దీంతో ప్రధాన రహదారులన్నీ వాహనాలు, జనంతో కిటకిటల ాడుతున్నాయి. ప్రధాన ప్రాంతాల్లో ఖాళీ స్థలాలు కనిపించని పరిస్థితి. అధికారులు, ప్రజాప్రతినిధులు ట్రాఫిక్ సమస్యను పట్టించుకున్నారా.. భవన నిర్మాణాలు నిబంధనల మేరకు జరిగాయా.. పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారా.. వీటన్నింటికీ సమాధానం లేదనే చెప్పాలి. ఫలితంగా ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వేధిస్తోంది.

ప్రధాన రహదారులతో పాటు అంతర్గత వీధుల్లో సైతం ఆక్రమణల పర్వం కొనసాగుతోంది. పాత బస్టాండులో ఆక్రమణలకు హద్దు లేకుండాపోయింది. కాలేజి రోడ్డులోనూ అదే పరిస్థితి. భవన నిర్మాణాలు రహదారులను ఆక్రమించినా పట్టించుకునే వారు లేరు. ప్రధాన రహదారుల్లో భవనాలపై వచ్చే అద్దెలు చాలదన్నట్లుగా మున్సిపాలిటీకి చెందిన మురుగు కాలువలు దాటి బంకులు ఏర్పాటు చేశారు. విద్యుత్ స్తంభాలను ఆసరాగా చేసుకుని ఆక్రమణలతో ఏర్పాటు చేసుకున్న షెల్టర్ల ద్వారా వ్యాపారాలు సాగిస్తున్నారు. పాత బస్టాండు నుంచి కాలేజి రోడ్డులో ప్రయాణించాలంటే ప్రజలు నరకయాతన అనుభవించాల్సిందే. కాలేజి రోడ్డులోని శాంతి క్లినిక్ వరకూ ఆక్రమణలతో రహదారి కుచించుకుపోయింది. రీడింగ్ రూమ్ కూడలిలో అక్రమ కట్టడాలు ఉన్నాయి. గడియారం స్తంభం చుట్టూ ఆక్రమణలతో రహదారులు మూసుకుపోయియి. పట్టణంలోని కంభం రోడ్డులోనూ ఆక్రమణలకు కొదవలేదు. ప్రధాన రహదారుల పరిస్థితి ఇలాగుంటే... అంతర్గత రహదారుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. నెహ్రూ బజారు ఆసాంతం ఆక్రమణల కారణంగా రద్దీ పెరిగింది. ఇటీవల కాలంలో వ్యాపార కేంద్రంగా వైద్యశాలలు, వస్త్ర దుకాణాలు, ఇతర వ్యాపార రంగాలలో నెహ్రూ బజారు బిజీగా కనిపిస్తోంది. మున్సిపల్ కార్యాలయానికి చేరుకునే ప్రవేశ మార్గంలో ఆక్రమణలు మరింత దారుణంగా పెరిగాయి. రహదారికి ఇరువైపులా కిరాణా దుకాణాల సామగ్రితో పాటు వీధిలోనే కూరగాయలు, చిరు వ్యాపారం నిర్వహిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయానికి, పంచాయతీరాజ్ కార్యాలయానికి వెళ్లాలంటే ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులకు గురికావాల్సిందే. జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల కూడా ఇదే రహదారిలోనే ఉంది. ఆ పాఠశాలలో 1,250 మంది విద్యార్థులు చదువుతున్నారు. పాఠశాల ప్రారంభం... ముగింపు సమయాల్లో రహదారిలో నడవాలంటేనే ఇబ్బందికరంగా ఉంటుంది. రాజాజీవీధి, రథం బజారు, నాయుడువీధి తదితర ప్రాంతాలు వ్యాపార కేంద్రాలుగా మారాయి. సత్యనారాయణస్వామి గుడి మార్గంలో రోడ్డు పూర్తిగా ఆక్రమణలతో మూసుకుపోయింది. వాహనాలు ఎదురెదురు అయితే సమస్యలు తప్పడం లేదు. కోర్టు కూడలి ప్రాంత రహదారుల్లోనూ ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోంది. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభం, ముగింపు సమయాల్లో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో ట్రాఫిక్ సమస్యను నియంత్రించేందుకు పోలీసులు హైరానా పడాల్సిన పరిస్థితి తలెత్తుతోంది. పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య తీరాలంటే... మార్కాపురం పట్టణంలో కొనసాగుతున్న ఆక్రమణల పర్వానికి అడ్డుకట్ట వేయడమొక్కటే మార్గం..! పాలకులు, పోలీస్, రెవెన్యూ అధికార యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించి.. ఆక్రమణలు తొలగించి.... రాకపోకలకు అంతరాయం తొలగించాలని పలువురు కోరుతున్నారు.

మార్కాపురంలో పెరిగిన ట్రాఫిక్

సర్పంచికి వినతి పత్రం అందజేస్తున్న గ్రామస్తులు

జలజీవన్ జాబితాలోని పేర్లతో సంబంధం లేదు

ప్రజాశక్తి -నాగులుప్పలపాడు

ఉప్పుగుండూరు పంచాయతీకి జలజీవన్ పథకం ద్వారా కేంద్రం ప్రభుత్వం రూ.55 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో ప్రాజెక్టు పనులు పూర్తి చేసి ఉచిత కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాల్సి ఉంది. అందులో భాగంగా ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేశారు. కుళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు 53 మంది పేర్లతో కూడిన తీర్మానం కాపీ విడుదల చేశారు. అందులో ఒకేవీధి, ఒకే సామాజిక వర్గానికి చెందిన 30మంది ఉన్నాయి. ఈ విషయంపై పెద్ద ఎత్తున చర్చ నడిచింది. జాబితాలో తమ పేరు ఉండటం పట్ల కొందరు ఆశ్చర్యానికి గురయ్యారు. తమకు కొత్తగా కుళాయి కనెక్షన్లు ఇవ్వలేదని, గతంలో తాము ఏర్పాటు చేసుకున్న కుళాయిలు ఉన్నాయని, మాకు తెలియకుండా మా పేర్లు జాబితాల్లో ఎందుకు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పేర్లు ఎవరూ ఇచ్చారో తెల్పాలంటూ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ ఘటనపై విచారణ జరిపి దోషులను తేల్చాలని కోరుతూ సర్పంచి దేవరకొండ జయమ్మ, ఇన్‌ఛార్జి కార్యదర్శి శ్రీరాములుకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భూపతి నాగేశ్వరావు, వాదాసు శ్రీను, మల్లెపూల అంజమ్మ, సుబ్రమణ్యం,వెంకట సుబ్బారావు పాల్గొన్నారు.

పంటల నమోదు పరిశీలన

పెద్దారవీడు : టూర్ డ్రైరీలో భాగంగా ఎ.బుజ్జిబాయి పెద్దారవీడు రైతు భరోసా కేంద్రాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పంట నమోదు సర్వే నెంబర్లను సూపర్ చెకింగ్ చేశారు. వ్యవసాయ సహాయకురాలి కలిసి పంట నమోదు చేసిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ పంట నమోదుకు ఈ నెల 30 వరకూ గడువు ఉందన్నారు. పంటలు సాగు చేసిన రైతులు పంటల వివరాలను నమోదు చేయించు కోవాలన్నారు. వ్యవసాయ సహాయకులు పత్తి పంట వివరాలను నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

63 మందికి వైద్యపరీక్షలు

కొండపి : మండల పరిధిలోని కట్టావారిపాలెం గ్రామంలో 63 మంది రోగులకు సోమవారం వైద్యపరీక్షలు నిర్వహించినట్లు కామేపల్లి పిహెచ్‌సి వైద్యుడు డాక్టర్ జె.నాగరాజు తెలిపారు.కొండపి-2 సచివాలయం వద్ద కామేపల్లి పిహెచ్‌సి వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జె.నాగరాజు మాట్లాడుతూ వైద్యశిబిరానికి షుగర్, బిపి , మోకాలు నొప్పుల రోగులు ఎక్కువగా వస్తున్నట్లు తెలిపారు. వారంతా ఆరోగ్య రీత్యా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం వైద్య పరీక్షలకు రాని వారి ఇంటి వద్ద వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

వినాయక విగ్రహాలకు నిమజ్జనం

నాగులుప్పలపాడు : వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సోమవారం నిమజ్జనానికి ఊరేగింపుగా తరలించారు. ఉప్పుగుండూరులో దక్షిణం బజారు ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహానికి గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం నిమజ్జనం కోసం పెదగంజాం సముద్రతీరానికి తరలించారు. నిమజ్జనానికి పెద్ద ఎత్తున వినాయకుడి విగ్రహాలు తరలిరావడంతో సముద్రతీరంలో సందడి నెలకొంది. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్ఐ హరిబాబు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

27న శింగరాయకొండలో స్పందన

శింగరాయకొండ : శింగరాయకొండలో ఈనెల 27న ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు సిహెచ్.ఉష, ఎంపిడిఒ షేక్.జమీఉల్లా తెలిపారు. స్పందన కార్యక్రమంలో మండల స్థాయి అధికారులతో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక గంజి వారి కళ్యాణ మండపంలో స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహశీల్దారు తన్నీరు వెంకటేశ్వర్లు, ఎపిఒ సుధాకర్, డాక్టర్ చైతన్యకృష్ణ, ఆర్ఐ తిరుమలరావు, విద్యుత్ ఎఇ సాంబశివరావు, మత్స్యశాఖ అధికారి సాయివర్షిణి, ఎంఇఒ-2 ఎ. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో బీసీలకు రక్షణ లేదు

ప్రజాశక్తి-టంగుటూరు

వైసిపి పాలనలో బీసీలకు రక్షణ లేకుండా పోయిందని బీసీ జెఎసి జిల్లా అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని వల్లూరు గ్రామంలో సోమవారం ఆయన మాట్లాడారు. చిత్తూరు జిల్లా పెనుమూరు గ్రామానికి చెందిన బీసీ యువతి భవ్యశ్రీ మతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవ్యశ్రీని నలుగురు కామాంధులు అతి కిరాతకంగా చుట్టుముట్టి గుండుగీసి, కనురెప్పలు తొలగించి, ఆమె జుట్టుతోనే ఉరివేసి చంపి బావిలో పడవేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో బీసీలపై జరుగుతున్న వరుస దాడులపై ప్రభుత్వం ఇకనైనా స్పందించి కఠినంగా వ్యవహరించాలన్నారు.. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాకలలో ఆటల పోటీలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి నియోజకవర్గ స్థాయి ఎస్‌జిఎఫ్‌ఐ ఆటల పోటీల ఎంపికలు మండల పరిధిలోని పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులు శ్యామ్ తెలిపారు. ఎస్ఎంసి ఛైర్మన్ ఇ.మాధవరావు, ఎంపిటిసి వై.శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ప్రధానోపా ధ్యాయులు శ్యామ్ ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కబడ్డీ, ఖోఖో,టెన్నికాయిట్ పోటీలు నిర్వహించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో బాల బాలికల జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన విద్యార్థులు జిల్లాస్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పి. హజరత్తయ్య తెలిపారు.

జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

జలజీవన్ పథకం ద్వారా తమకు ఉచితంగా కుళాయి కనెక్షన్లు ఇవ్వాలని కోరుతూ ఉప్పుగుండూరు గ్రామంలోని దిన్నేమీద ఉన్న చింతతోపు కాలనీ ఎస్‌సి, ఎస్‌టిలు సిపిఎం ఆధ్వర్యంలో సర్పంచి దేవరకొండ జయమ్మ, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శికి శ్రీరామ్మూర్తికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి టి.శ్రీకాంత్ మాట్లాడుతూ దిన్నేమీద ఉన్న చింతతోపు కాలనీలో ఎస్‌సి,ఎస్‌టీలు గత 15 సంవత్సరాల క్రితం నుంచి నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అందరూ రెక్కల కష్టంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. కాలనీలో ఉన్న బోరు నుంచి అందరూ నీరు తెచ్చుకోవాల్సి వస్తుందన్నారు. దీంతో వారికి ఇబ్బందులు తప్పడం లేదన్నారు. ఈ నేపథ్యంలో జలజీవన్ పథకం ద్వారా తమకు కుళాయి కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. అయితే తమ కాలనీ వాసులకు ఒక్క కొళాయి కనెక్షన్ కూడా ఇవ్వకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా పంచాయతీలో తీర్మానం చేసి జలజీవన్ మిషన్ ద్వారా కుళాయిలు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు జి.బసవ పున్నయ్య, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించండి

- సామాజిక న్యాయం సాధనకు మహాధర్నా
- 29 న విజయవాడకు తరలిరండి
- వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ పిలుపు

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

లౌకిక రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ, సామాజిక న్యాయానికి సమాధి కడుతున్న బిజెపి మతోన్మాద విధానాలను ప్రతిఘటించాలని వ్యవసాయ కార్మిక సంఘం, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శులు కంకణాల ఆంజనేయులు, బొమ్మతోటి రఘురాం పిలుపునిచ్చారు. దళిత హక్కుల రక్షణ, సామాజిక న్యాయం సాధనకు ఈనెల 29న విజయవాడ ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు. ధర్నాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ల గడుస్తున్నా దళితులు, గిరిజనులపై దాడులు, అత్యాచారాలు, హత్యలు జరుగుతూనే ఉన్నాయన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లౌకిక రాజ్యాంగానికి తూట్లు పొడిచి మనువాదాన్ని నెత్తికెత్తు తుందన్నారు. అనాగరిక కాలం వైపు సమాజాన్ని నడిపిస్తున్నదని విమర్శించారు. వారి అడుగులకు మడుగులు ఒత్తుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులపై దాడులు చేసిన వారికి వత్తాసుగా ఉంటున్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దళితుల ఓట్లు పొందుతూ వారి బతుకులలో నిప్పులు పోస్తున్నారన్నారు. అనేక పోరాటాలతో సాధించుకున్న సబ్‌ప్లాన్ చట్టాన్ని రద్దుచేసి దళిత గిరిజనులకు తీవ్ర అన్యాయాన్ని తలపెట్టారన్నారు. దళితుల్లో చదువుకున్న నిరుద్యోగులు రోజురోజుకీ పెరుగుతున్నారని తెలిపారు. లక్షలాది ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 9/77 అసైన్డ్ భూముల చట్టాన్ని సవరించి దళితుల భూములు అన్యా క్రాంతం అయ్యేందుకు మార్గాలు ఏర్పాటు చేస్తుందన్నారు. జీవితమంతా దుర్భరమైన జీవితాలు గడిపిన దళిత, గిరిజనులకు మరణానంతరం అవమానాలు జరుగు తున్నాయని, అంత్యక్రియలు నిర్వహించేందుకు ఆరడుగుల నేల కూడా లేకపోవడం సిగ్గుచేటన్నారు. జిల్లాలో శ్మశాన వాటికలకు స్థలాలు లేక తమ నివాస ప్రాంతాల్లోనే అంత్యక్రియలు నిర్వహించుకుంటున్న దౌర్భాగ్య స్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో దళిత హక్కుల పరిరక్షణ కోసం, సామాజిక న్యాయ సాధన కోసం విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగార్చుతున్న 41 సిఆర్‌పిసిని రద్దు చేయాలన్నారు. అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి మూడు సెంట్లు ఇంటి స్థలం, రెండు ఎకరాల సాగు భూమిని కేటాయించాలన్నారు. పక్కా గృహాల నిర్మాణానికి ప్రభుత్వం ఇస్తున్న నిధులు రూ. 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. కోనేరు రంగారావు సిఫార్సులు అమలు చేయాలని భూస్వాముల ఆక్రమణలో ఉన్న ప్రభుత్వ భూములు ప్రభుత్వం సేకరించి పేదలకు పంచాలన్నారు. ప్రభుత్వ రంగంలోని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని తదితర సమస్యల సాధన కోసం నిర్వహిస్తున్న ధర్నాకు ప్రజల అధిక సంఖ్యలో హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కంకణాల వెంకటేశ్వర్లు, ఉబ్బా వెంకటేశ్వర్లు, కెవిపిఎస్ నాయకుడు వి. మోజెస్ పాల్గొన్నారు.

జిల్లా పరిషత్‌ను నెంబర్.1 స్థానంలో నిలుపుతా

- జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ
- ఘనంగా రెండేళ్ల పాలన వేడుకలు

కేక్ కట్ చేస్తున్న జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రానున్న కాలంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి జిల్లా పరిషత్‌ను నెంబర్ 1 స్థానంలో నిలబెడతానని జడ్‌పి ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. జడ్‌పి ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టి రెండేళ్ళు పూర్తయిన సందర్భంగా సోమవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పి కార్యాలయ అధికారులు ఏర్పాటు చేసిన కేకును బూచేపల్లి వెంకాయమ్మ కోసి తన కుమారుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి తినిపించారు. అనంతరం జడ్‌పి సిఇఒ బి.జాలిరెడ్డికి కేకును తినిపించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మను జడ్‌పి అధికారులు, ఉద్యోగులు పుష్పగుచ్చాలు ఇచ్చి సత్కరించారు. అనంతరం జడ్‌పి సంఘం ఆధ్వర్యంలో జడ్‌పి ఛైర్‌పర్సన్ చేత కేకును కోయించి సత్కరించారు. ఈ సందర్భంగా బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ అందరి సహకారంతో జిల్లా పరిషత్‌ను రెండేళ్ల పాటు దిగ్విజయంగా నడపటం సంతోషంగా ఉందన్నారు. తనకు జడ్‌పి ఛైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న 2024 ఎన్నికలలో జిల్లాలోని 8 నియోజకవర్గాలను గెలిపించి ఇవ్వాలన్నారు. గత రెండేళ్ళ కాలంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు మంచినీటి ఇబ్బందులు కలుగకుండా సిపిడబ్ల్యు స్కీమ్‌లు నిర్వహణకు జడ్‌పి సాధారణ నిధుల నుంచి నిధులు కేటాయించామన్నారు.గురుకుల పాఠశాలల్లో మంచినీటి ఇబ్బందుల నివారణకు చర్యలు చేపట్టామన్నారు.జడ్‌పి ఉన్నత పాఠశాలల్లో పదో విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్ పంపిణీ చేయటంతో ఉత్తీర్ణతా శాతం పెరిగిందన్నారు. మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్‌తో చర్చించి జిల్లా పరిషత్ కొత్త భవనానికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామన్నారు. గత రెండేళ్ళుగా తనకు అన్ని విధాల సహకరించిన మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాస రెడ్డి, జిల్లా మంత్రి ఆదిమూలపు సురేష్, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తనతో పాటు రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న జడ్‌పిటిసిలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పి సిఇఒ బి.జాలిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి, జడ్‌పి వైస్ ఛైర్‌పర్సన్ చుండి సుజ్ఞానమ్మ, కనిగిరి జడ్‌పిటిసి కస్తూరిరెడ్డి, చీమకుర్తి జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, త్రిపురాంతకం జడ్‌పిటిసి మాకం జాన్‌పాల్, కురిచేడు జడ్‌పిటిసి నారాయణరెడ్డి, కొండపి జడ్‌పిటిసి, స్త్రీ, శిశు సంక్షేమ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్ మారెడ్డి అరుణ, హనుమంతునిపాడు జడ్‌పిటిసి దద్దాల నారాయణ, జడ్‌పి ఎఒలు, ఉద్యోగులు,జడ్‌పి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న దళితులు, నాయకులు

అక్రమ పట్టాలు రద్దు చేసి

దళితులకు భూమి ఇవ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల పరిధిలోని తాడివారిపల్లి గ్రామ దళితులు గత 40 సంవత్సరాలుగా సాగు చేసు కుంటున్న భూమికి స్థానికేతరులకు, అనర్హులకు ఇచ్చిన పట్టాలను రద్దు చేయాలని కోరుతూ తహశీల్దారు కార్యాలయం ఎదుట దళితులు సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహశీల్దారు ఎస్‌కె.ఖలీల్‌కు వినతి పత్రం అందజేశారు. ధర్నాకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దగ్గుపాటి సోమయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ దళితులు సాగు చేసుకుంటున్న భూమికి స్థానికేతరులకు, అనర్హులైన వారికి పట్టాలు ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు. అనాదిగా సెంటు భూములేని దళిత పేదలు కష్టాన్ని కోర్చి సాగు చేసుకుంటూ, పంటలు పండించుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. అలాంటి దళితులను కాదని, స్థానికేతరులకు, అనర్హులకు పట్టాలు ఇవ్వడం దుర్మార్గమని తెలిపారు. అనర్హులకు ఇచ్చిన పట్టాలు రద్దు చేయాలన్నారు. భూములు సాగు చేసుకుంటున్న దళితులకే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయని, ఆ భూములు పేదలకు పంచడానికి ప్రభుత్వానికి చేతులు రావడం లేదన్నారు. అగ్రవర్ణాలు, స్థానికేతరులకు, అధికార పార్టీ నాయకులకు వందల ఎకరాలు కట్టబెడుతూ పేదలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. దళితుల ఆందోళనకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షుడు జవాజీ రాజు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో జమ్ముల దానియేలు, కోలా లక్ష్మయ్య, కందుల పేతురు, కోలా సన్నీ , కోలా వినోద్, కోలా లక్ష్మయ్య కోలా ప్రకాష్, కందుల యేసయ్య తదితరులు పాల్గొన్నారు.